


మేకప్ లేకుండా గానీ, జుట్టు సరి చేసుకోకుండా గానీ మీరు బయ టకు వెళ్లలేనప్పుడు, మనసులో శాంతి, స్పష్టత మరియు స్వచ్ఛత లేకుండా మీరు బయటకు ఎలా వెళ్లగలరు? మీ ముఖాన్ని, జుట్టు ను ఎలా జాగ్రత్తగా చూసుకుంటా రో, అలాగే మీ మనసును కూడా జాగ్రత్తగా చూసుకోండి. ఇది అ త్యంత ముఖ్యం! ధ్యానంతో కూ డిన మీ 'సాధన' (అభ్యాసాలు) మీ మనసును, మీ చైతన్యాన్ని విస్తృ తం చేసే మార్గం. మీ సాధనను, ధ్యానాన్ని ఎప్పుడూ విస్మరించకం డి, వాటికి అత్యంత ప్రాధాన్యతని వ్వండి. మీరు ఏమి చేయాలను కుంటున్నారో స్పష్టంగా చూసుకోం డి, ముందుకు సాగండి మరియు గ తాన్ని వదిలేయండి.గతం గురించి ఎప్పుడూ విశ్లేషణలు చేస్తూ కూ ర్చోకండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 172 | బుధవారం | 22 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹5



02

## ప్రతీ భూమికి సర్వేమ్యాప్

ప్రతి భూమికి సర్వే మ్యాప్, భూధార్ నంబర్: పొంగులేటి



02

## యూరియా బకాయిలు విడుదల చేయండి

బకాయి ఉన్న 1.33 లక్షల టన్నులు సరఫరా చేయాలి

కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ

### ఆర్టీసీ చర్చలు విఫలం

# సమ్మెకు జేఏసి నిర్ణయం

## సమస్యలు పరిష్కరించాలంటూ బస్సులు బంద్!

సచివాలయంలో సుదీర్ఘ చర్చలు విఫలం

4 వారాల గడువు కోరిన అధికారుల కమిటీ.. అంగీకరించని ఆర్టీసీ జేఏసీ

అర్ధరాత్రి నుంచే బస్సుల నిలిపివేత

65 లక్షల మంది ప్రయాణికులకు తిప్పలు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సర్కారు దృష్టి




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రగతి రథ చక్రంగా పిలుచుకునే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్సు మరోసారి నిలిచిపోయింది. సమస్యల పరిష్కారం కోసం నాలుగు వారాలు సమయం ఇవ్వాలన్న ప్రభుత్వ ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనను ఆర్టీసీ జేఏసీ తిరస్కరించింది. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ మంగళవారం అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి దిగింది. దీనితో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికుల ఇబ్బంది తప్పని పరిస్థితి నెలకొంది. సమ్మె నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. రద్దీ మార్గాల్లో అద్దె బస్సులు నడపాలని, ప్రైవేటు వాహనాలు అధిక ధరలు

మిగతా 2 లో



# ప్రభుత్వ బదిలీలకు పచ్చజెండా

మే 1 నుంచి 31లోగా ప్రక్రియ పూర్తి కావాలి

ఒకే చోట మూడేళ్లు ఉన్న వారు అర్హులు

4ఏళ్ల సర్వీసు ఉన్న వారికి స్థానచలనం తప్పనిసరి

ప్రతి క్యాడర్‌లో 40 శాతం మించి బదిలీలు చేపట్టొద్దు

'జన గణన' సిబ్బందికి ఈ నిబంధనలు వర్తించవు

క్యాడర్ల వారీగా బదిలీల ప్రాధికార కమిటీలు

మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఉద్యోగుల సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. మే 1 నుంచి 31వ తేదీలోగా ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియా మంగళవారం ఉత్తర్వులు (జీవో 38) జారీ చేశారు.

02



# 'నోటుకుఓటు' స్టే ఎత్తేస్తే నేరుగా జైలుకే రేవంత్

ముఖ్యమంత్రి పదవీ ఊడిపోవడం ఖాయం

కేసీఆర్‌కు పోటీగా సీఎం సభ పెట్టడం సిగ్గు చేటు

కేసీఆర్ ఆదేశాల మేరకే నేను, మరో ఇద్దరం కలిసి ఢిల్లీకి వెళ్లాం.. దాచిపెట్టేదేం లేదు: హరీశ్‌రావు

ఓటుకు నోటు కేసుకు సంబంధించి స్టే ను సుప్రీం కోర్టు ఎత్తేస్తే రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లాల్సిందేనని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈ కేసులో బీఆర్ఎస్ తరపున జగదీశ్ రెడ్డి, డాక్టర్ సంజయ్, సత్యవరాథోడ్, మహమూద్‌అలీ ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సుప్రీం కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని, ఇందులో స్టే వెకేట్ అయితే.. రేవంత్ ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడమే కాకుండా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

03



## కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు

రేవంత్, కేసీఆర్ రాహు, కేతువులు

వారిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన శని

9 వేల కోట్ల అవినీతిపై విచారణకే లేఖ.. దమ్ముంటే లక్ష కోట్లపై కోరాలి

బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ఉండబోదు: కేంద్ర మంత్రి బండి సంజయ్

ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు ఒకరినొకరు చావాలని తిట్టుకుంటున్నారని, కానీ రేవంత్ రాహు అయితే, కేసీఆర్ కేతువు అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ధ్వజమెత్తారు.

03

## మోదీ కేడీ

ఆయనో అబద్ధాలకోరు.. మహిళా వ్యతిరేకి

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యలు



04

## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

ఆయనవి దిగజారుడు వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి

అలాంటి భాష అనుచితం: బండి సంజయ్, లక్ష్మణ్

# బిఆర్ఎస్‌వి ఉత్తికథలు కాంగ్రెస్‌వి పిట్టకథలు

ఓటమికి ఆత్మవిమర్శ చేసుకోకుండా నేటికీ ప్రజలనే బద్నామ్ చేస్తారా ?

వృద్ధుడిని పార్టీలో చేర్చుకొని పునర్నిర్మాణ యజ్ఞమా?

వెయ్యేళ్లయినా బీఆర్ఎస్ మారదు

03

25న పార్టీ ఆవిర్భావోత్సవానికి రావాలని ప్రజలకు పిలుపు






02

## కాళేశ్వరం కమిషన్‌పై నేడు హైకోర్టు తీర్పు

సీబీఐ విచారణకు కేంద్రంపై రేవంత్ ఒత్తిడి

లేదంటే ఢిల్లీలో ధర్నా చేస్తామని లేఖ

బీఆర్ఎస్‌లో టెన్షన్.. ఢిల్లీలో హరీశ్ చర్చలు

# విధ్వంసానికి కేరాఫ్ కేసీఆర్



03

మళ్లీ వస్తే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామనడం హాస్యాస్పదం

2029, 2034లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే

రేపటి క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు: మంత్రి కోమటిరెడ్డి

కేసీఆర్ చావును ఎవరూ కోరుకోలేదు: అడ్లూరి లక్ష్మణ్

బీఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డిని ఎవరూ పట్టించుకోరు: చామల

# సమ్మెకు జేఏసి నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

### సుదీర్ఘంగా చర్చలు జరిగినా..

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారుల కమిటీ మంగళవారం సాయంత్రం సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులతో భేటీ అయింది. సుమారు నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. జేఏసీ డిమాండ్ చేసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు.. సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల గడువు కావాలని, అప్పటివరకు సమ్మె వాయిదా వేయాలని కోరారు. కానీ గడువు ఇచ్చేందుకు జేఏసీ నాయకులు నిరాకరించారని, అధికారులు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి వివరించారని తెలిసింది. సచివాలయం నుంచి బయటికి వచ్చిన ఆర్టీసీ జేఏసీ నేతలు.. చర్చలు విఫలమయ్యాయని, సమ్మెలోకి వెళ్తున్నామని రాత్రి 9 గంటల తర్వాత ప్రకటించారు. ప్రభుత్వం ముందు కొత్త డిమాండ్లు ఏమీ పెట్టలేదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని జేఏసీ నాయకులు తెలిపారు. కాగా, ఆర్టీసీ సొంత, అద్దె బస్సులు కలిపి సుమారు 10 వేల బస్సులు నడిపిస్తోంది. రోజు సగటున 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అందులో అత్యధికంగా హైదరాబాద్‌లోనే 25 లక్షల మందికిపైగా ప్రయాణిస్తుంటారు. వీరందరిపైనా సమ్మె ప్రభావం పడే అవకాశం ఉంది. మరోవైపు గతంలో సమ్మె సమయంలో ఎదురైన ఇబ్బందుల నేపథ్యంలో.. కొందరు సిబ్బంది సమ్మెకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ క్రమంలో అద్దె బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు నడిచే అవకాశం ఉంది. అయితే సమ్మెను కాదని ఏ బస్సు రోడ్డెక్కినా అడ్డుకుంటామని ఆర్టీసీ జేఏసీ నాయకులు ప్రకటించారు. సమ్మె విరమణకు సంబంధించి జేఏసీ నాయకులతో బుధవారం మరోసారి అధికారుల కమిటీ చర్చలు జరగనున్నాయి.

### తెలంగాణలో సమ్మె రెండోసారి

సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగడం తెలంగాణ రాష్ట్రంలో ఇది రెండోసారి. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు ఏకంగా 55రోజుల పాటు సమ్మె చేశారు. ఆ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై బీఆర్ఎస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మరోసారి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు.




### పరిష్కరిస్తాం.. సమ్మె వద్దు: మంత్రి పొన్నం

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిశీలించి, పరిష్కరించేందుకు అధికారుల కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "ఆర్టీసీలో పలు సమస్యలపై ప్రభుత్వానికి వినతులు అందాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తగిన సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. నిత్యం 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. అందులో చాలా మంది విద్యార్థులు, గ్రామీణ ప్రాంత పేద ప్రజలే. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సమ్మె వద్దు" అని విజ్ఞప్తి చేశారు. కాగా, కార్మికుల డిమాండ్లలో కొన్ని ఆర్థికపరమైన, సంక్లిష్ట అంశాలు ఉన్నాయని.. వాటిని లోతుగా పరిశీలిం చి పరిష్కరించేందుకు సమయం పడుతుందని ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి చెప్పారు. అందుకే 4 వారాలు గడువు కోరామని తెలిపారు. కానీ కొన్ని సంఘాలు వాస్తవాలను విస్మరించి, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. సంస్థ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కార్మికులం తా విధులకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

### డిమాండ్లన్నీ పరిష్కారమయ్యే వరకు సమ్మె: జేఏసీ ఛైర్మన్

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణ, ఎన్నికలు సహా మొత్తం 32 సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదువు వెంకన్న ప్రకటించారు. సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. అది కూడా ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి చర్చలు అనడం సరికాదని పేర్కొన్నారు. తాము ఎవరి ఒత్తిడికీ తలొగ్గబోమన్నారు. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని వెంకన్న విమర్శించారు. దీనితో తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసేందుకే ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని మండిపడ్డారు.

# ప్రభుత్వ బదిలీలకు పచ్చజెండా

- మే 1 నుంచి 31లోగా ప్రక్రియ పూర్తి కావాలి
- ఒకే చోట మూడేళ్లు ఉన్న వారు అర్హులు
- 4ఏళ్ల సర్వీసు ఉన్న వారికి స్థానచలనం తప్పనిసరి
- ప్రతి క్యాడర్‌లో 40 శాతం మించి బదిలీలు చేపట్టొద్దు
- 'జన గణన' సిబ్బందికి ఈ నిబంధనలు వర్తించవు
- క్యాడర్ల వారీగా బదిలీల ప్రాధికార కమిటీలు
- మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఉద్యోగుల సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. మే 1 నుంచి 31వ తేదీలోగా ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీపకుమార్ సుల్తానియా మంగళవారం ఉత్తర్వులు (జీవో 38) జారీ చేశారు. బదిలీలు ఫోకల్ పాయింట్ నుంచి నాన్-ఫోకల్ పాయింట్‌కు, నాన్-ఫోకల్ పాయింట్ నుంచి ఫోకల్ పాయింట్‌కు చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. ఫోకల్, నాన్-ఫోకల్ పాయింట్లను ఆయా శాఖలు గుర్తించి, ప్రదర్శనకు ఉంచాలని తెలిపింది. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, బదిలీ ఉత్తర్వులు అందుకున్న తర్వాత మూడు రోజుల్లోగా కొత్త పోస్టులో జాయిన్ కావాలని సూచించింది. జాయిన్‌కాని పక్షంలో సీరియస్‌గా తీసుకుంటామని హెచ్చరించింది. సెకండ్ లెవెల్, హైలెవెల్ గెజిటెడ్ అధికారులకు సొంత జిల్లాల్లో పోస్టింగులిచ్చే సందర్భంలో నిబంధనలు వర్తిస్తాయని, బదిలీలన్నీ ఉద్యోగుల అభ్యర్థన మేరకు జరుగుతున్న బదిలీలు(రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్స్)గానే పరిగణిస్తామని, బదిలీ ప్రయాణ భత్యాన్ని(టీటీఏ) చెల్లించబోమని స్పష్టం చేసింది. అయితే, జనగణనలో పాల్గొనే సిబ్బందికి బదిలీల నిబంధనలేవీ వర్తించవని తెలిపింది. జూన్ 1 నుంచి మళ్లీ సాధారణ బదిలీలపై నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. రాష్ట్ర స్థాయి, మల్టీ జోనల్/జోనల్ స్థాయి, జిల్లా స్థాయి పోస్టుల బదిలీల కోసం ప్రభుత్వం మూడు వేర్వేరు ప్రాధికార కమిటీలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర పోస్టుల ప్రాధికార కమిటీలో సంబంధిత శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ముఖ్యకార్యదర్శి, విభాగాధిపతి, ముఖ్యకార్యదర్శి నియమించే అదనపు/సంయుక్త/ఉపకార్యదర్శి సభ్యులుగా ఉంటారు. మల్టీజోనల్/జోనల్ పోస్టులకు సంబంధించి విభాగాధిపతి, ముఖ్యకార్యదర్శి నియమించే అదనపు/సంయుక్త/ ఉపకార్యదర్శి, రీజినల్ ఆఫీసర్/అదనపు/సంయుక్త సంచాలకులు సభ్యులుగా ఉంటారు. జిల్లా పోస్టుల ప్రాధికార కమిటీలో జిల్లా కలెక్టర్, అదనపుకలెక్టర్/జిల్లా రెవెన్యూ అధికారి, సంబంధిత శాఖ జిల్లా అధికారి సభ్యులుగా ఉంటారు.

# యూరియా బకాయిలు విడుదల చేయండి

### బకాయి ఉన్న 1.33 లక్షల టన్నులు సరఫరా చేయాలి

### కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని... అందులో 69 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే అందిందని.. మిగిలిన 1.31 లక్షల మెట్రిక్ టన్నులను తక్షణమే పంపించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్రానికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాశారు. ఏప్రిల్ నెల కోటా 2 లక్షల మెట్రిక్ టన్నుల్లో 1.33 లక్షల టన్నులు దేశీయ ఉత్పత్తి యూరియా, 67 వేల టన్నులు విదేశీ దిగుమతి యూరియాను కేటాయించినట్లు తుమ్మల వెల్లడించారు. కాగా ఇంపోర్టెడ్ యూరియా ఒక్క బస్తా కూడా రాలేదన్నారు. ఏప్రిల్ కోటా భర్తీ కాకపోవటం ఆందోళన కలిగిస్తోందని మంత్రి తెలిపారు. రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి 95 వేల టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించాలని కోరారు.

# పెట్టుబడులకు తెలంగాణ అత్యంత అనుకూలం

### ఇటలీ, నార్వే, నెదర్లాండ్స్ ప్రతినిధులతో మంత్రి దుద్దిళ్ల



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ అత్యంత అనుకూలమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సచివాలయంలో మంగళవారం ఇటలీ రాయబారి ఆంటోనియో బార్టోలి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయింది. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఇటలీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని వారిని కోరారు. తెలంగాణను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటలీకి నమ్మకమైన భాగస్వామిగా ఉండేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అలాగే, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామమని, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నార్వే ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని శ్రీధర్‌బాబు కోరారు. నార్వే పారిశ్రామికవేత్తలతో కలిసి పని చేసేందుకు తెలంగాణ - నార్వే వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేద్దామని ప్రతిపాదించారు. కాగా, అత్యాధునిక వైద్యపరికరాల తయారీకి తెలంగాణలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని నెదర్లాండ్స్ ప్రతినిధులతో శ్రీధర్ బాబు అన్నారు. మెడికల్ డివైసెస్ పార్క్, జీనోమ్ వ్యాలీలో తక్షణం ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయని వెల్లడించారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు మంచిది కాదు

### ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ మంత్రి పొన్నం లేఖ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదని, కూటమి పెద్దగా చొరవ తీసుకుని.. రాష్ట్ర విభజనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీ, జనసేన పార్టీల నేతలను కట్టడి చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారంనాడు లేఖ రాశారు. పార్లమెంటు వేదికగా అందరి ఆమోదంతో రాజ్యాంగ, చట్టబద్ధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి పుష్కర కాలం దాటిందంటూ ఆ లేఖలో పొన్నం గుర్తుచేశారు. విడిపోయిన తర్వాతా ఇరు రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ముల వలె కలిసుంటున్నారని, పెళ్లి సంబంధాలూ కుదుర్చుకుంటున్నారని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలూ పోటీ పడి అభివృద్ధి చెందుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగానూ నిలిచాయన్నారు. ఇలాంటి సమయంలో రాష్ట్ర విభజనపై వివాదాస్పదంగా మాట్లాడటం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, అనవసరంగా ద్వేషాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదన్నారు.

# ప్రతీ భూమికి సర్వేమ్యాప్

### ప్రతి భూమికి సర్వే మ్యాప్, భూధార్ నంబర్: పొంగులేటి




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో భూభారతి ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధననూ అమలు చేస్తున్నామని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని మోటాపురం గ్రామంలో సర్వే నంబరు 156/ఇ/1లో ఎకరా నాలుగు గుంటల భూమికి సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని వెల్లడించారు. గ్రామానికి చెందిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావుకు భూమిని విక్రయించారని.. రిజిస్ట్రేషన్ సందర్భంగా తహసీల్దార్ భూ పటాన్ని, భూధార్ నంబరును కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ విధానాన్ని దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నంబరు కేటాయిస్తామని తెలిపారు. ఇలా చేయడం వల్ల భూ హక్కులకు సంబంధించి ఎలాంటి సందేహాలకు తావుండదన్నారు. భూ హక్కులకు భరోసా కల్పిస్తామని, భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలవనుందని ఆయన తెలిపారు.

# కాళేశ్వరం కమిషన్‌పై నేడు హైకోర్టు తీర్పు

### సీబీఐ విచారణకు కేంద్రంపై రేవంత్ ఒత్తిడి

### లేదంటే ఢిల్లీలో ధర్నా చేస్తామని లేఖ

### బీఆర్ఎస్‌లో టెన్షన్.. ఢిల్లీలో హరీశ్ చర్చలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అంశం రాజకీయ వేడిని రగిలిస్తోంది. ఓవైపు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై బుధవారం హైకోర్టు తీర్పు రానుండగా.. మరోవైపు సీబీఐ విచారణ కోసం కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడి పెంచుతున్నారు. ఈ పరిణామాలు బీఆర్ఎస్ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. దీంతో ఆ పార్టీ కీలక నేత హరీశ్‌రావు నేతృత్వంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర బృందం హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. తీర్పు తమకు ప్రతికూలంగా వస్తే ఏం చేద్దామని న్యాయవాదులతో చర్చలు జరిపారు. అయితే హరీశ్‌రావు బృందం ఢిల్లీ పర్యటనపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్‌టాపిక్‌గా మారాయి. హైకోర్టు తీర్పు ఇవ్వనున్న సమయంలో హరీశ్‌రావు ఢిల్లీ పర్యటన వెనుక రహస్యమేంటని, ఎవరితో మంతనాలు జరిపారని రేవంత్ ప్రశ్నించారు. పైగా, తాను సీబీఐ విచారణ కోసం కేంద్రానికి లేఖ రాయడటంతో.. విచారణను అడ్డుకునేందుకు ఢిల్లీలో బీజేపీ నేతలతో బేరసారాలకు దిగారని, అందుకే విచారణ ఆలస్యమవుతోందని సీఎం చెప్పడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు.. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్‌ను, హరీశ్‌రావును జైల్లో పెడతామన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. ఎనిమిది నెలలు కావస్తున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తద్వారా బీజేపీని కూడా ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.

### కాళేశ్వరాన్ని ప్రస్తావించని కేసీఆర్..

సోమవారం కాళేశ్వరంలో సీఎం రేవంత్‌రెడ్డి, జగిత్యాలలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒకేసారి సమావేశాలు నిర్వహించారు. అయితే కాళేశ్వరం అక్రమాలపై సీఎం దూకుడుగా వ్యాఖ్యలు చేయగా.. కేసీఆర్ మాత్రం ఈ అంశాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. ఇది గులాబీ శ్రేణుల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, దీనిపై సీబీఐతో సమగ్రంగా విచారణ జరపాలని గతేడాది సెప్టెంబరులలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. అయితే 8 నెలలు కావస్తున్నా సీబీఐ విచారణ ప్రారంభం కాకపోవడంతో ఇటీవల మరో లేఖ రాసినట్లు సీఎం ప్రకటించారు. అవసరమైతే ఈ అంశంపై ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తానని లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. తన హెచ్చరికలతో కేంద్రంలో కదలికలు




వచ్చాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని ప్రకటించారు. అయితే హైకోర్టు తీర్పు నేపథ్యంలోనే సీబీఐ విచారణకు ముఖ్యమంత్రి ఒత్తిడి పెంచడం ఆసక్తికరంగా మారింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు అభ్యంతరాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుని, వారికి అనుకూలంగా తీర్పు ఇస్తే.. సీబీఐ విచారణతో కాళేశ్వరం అక్రమాలను వెలుగులోకి తేవాలని సీఎం భావిస్తున్నారనే చర్చ జరుగుతోంది.

# 'నోటుకుఓటు' స్టేఎత్తేస్తే నేరుగా జైలుకే రేవంత్

**ముఖ్యమంత్రి పదవీ ఊడిపోవడం ఖాయం**

**కేసీఆర్‌కు పోటీగా సీఎం సభ పెట్టడం సిగ్గు చేటు**

**కేసీఆర్ ఆదేశాల మేరకే నేను, మరో ఇద్దరం కలిసి ఢిల్లీకి వెళ్లాం.. దాచిపెట్టేదేం లేదు: హరీశ్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఓటుకు నోటు కేసుకు సంబంధించి స్టే ను సుప్రీం కోర్టు ఎత్తేస్తే రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లాల్సిందేనని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈ కేసులో బీఆర్ఎస్ తరఫున జగదీశ్ రెడ్డి, డాక్టర్ సంజయ్, సత్యవరాథోడ్, మహమూద్అలీ ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సుప్రీం కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని, ఇందులో స్టే వెకేట్ అయితే.. రేవంత్ ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడమే కాకుండా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతోనే సీనియర్ న్యాయవాదులను కలిసేందుకే ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్, తాను బహిరంగంగా శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లామని, అందులో దాచిపెట్టేదేం లేదని అన్నారు. కాళేశ్వరం కేసులో తీర్పు ఏవిధంగా వచ్చినా సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని, అలాగే మే 6న హైకోర్టులో రానున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుల కోసం సీనియర్ లాయర్లను సంప్రదించడానికి ఢిల్లీ వెళ్లామన్నారు. ఈ విషయమై రేవంత్‌రెడ్డి మీడియాకు లీకులిస్తూ డ్రామాలు ఆడారని, విషయం లేనివాళ్లే ఇలాంటి చిల్లర పనులు చేస్తారని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ జరుగుతుందని తెలిసి, ఆ సభకు పోటీగా అదే జిల్లాలో అదే సమయానికి రేవంత్‌రెడ్డి మాట్లాడటం ఆయన సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో హుందాగా, రేవంత్ పేరు తీయకుండా రాష్ట్ర ప్రయోజనాలపై మాట్లాడితే.. రేవంత్ మాత్రం రంకెలు వేయడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ స్టేట్స్ మ్యాన్‌లా మాట్లాడితే.. రేవంత్‌రెడ్డి.. స్ట్రీట్స్ మ్యాన్‌లా పిచ్చి పిచ్చిగా మాట్లాడారని విమర్శించారు. రేవంత్ తలకిందులుగా తపస్సు చేసినా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ మాట విని తప్పులు సరిదిద్దుకుంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కనీసం డిపాజిట్లయినా దక్కుతాయన్నారు. ఇప్పటికే రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్.. కేసీఆర్ సభకు భయపడి రాత్రికి రాత్రి ఒక ఎకరానికి కిస్తీ వేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని నిన్నటిదాకా దుష్ప్రచారం చేసిన వ్యక్తి.. ఇవాళ మేడిగడ్డ రిపేరు చేసుకుంటామని చెబుతున్నారన్నారు.

# కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు

## రేవంత్, కేసీఆర్ రాహు, కేతువులు

**వారిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన శని**

**9 వేల కోట్ల అవినీతిపై విచారణకే లేఖ.. దమ్ముంటే లక్ష కోట్లపై కోరాలి**

**బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ఉండబోదు: కేంద్ర మంత్రి బండి సంజయ్**

**మావోయిస్టు ఉద్యమానికి పట్టిన గతే బీఆర్ఎస్‌కూ: రఘునందన్**

**బీఆర్ఎస్ చావును కేసీఆర్ చూడాలి: అర్వింద్**

**కేసీఆర్, రేవంత్ మాటల్లో భయం కనిపిస్తోంది: రాంచందర్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు ఒకరినొకరు చావాలని తిట్టుకుంటున్నారని, కానీ రేవంత్ రాహు అయితే, కేసీఆర్ కేతువు అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. నిజానికి వీరిద్దరూ తెలంగాణకు పట్టిన శని అని, తెలంగాణ ప్రజలను చంపుకు తింటుతున్నారని విమర్శించారు. కరీంనగర్‌లోని రేకుర్తి చెరువు ఆధునికీకరణ పనులకు బండి సంజయ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ కాళేశ్వరంలో చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకు రేవంత్‌రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని గత ఎన్నికల్లో చెప్పిన రేవంత్.. సీఎం అయ్యాక 9 వేల కోట్లకే పరిమితమై మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ నిర్మాణాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాయడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే లక్ష కోట్ల అవినీతిపై విచారణ కోరుతూ సీబీఐకి లేఖ రాయాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని జనం విశ్వసించడం లేదని, అందుకే ఆ స్థానాన్ని ఆక్రమించేందుకు రేవంత్‌రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. జీవన్‌రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాలను పాటిస్తోందని అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక బీఆర్ఎస్ ముఖ్య నేతలు డిల్లీకి పోయారని, బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కోసం పోయారని.. ఈ రెండు మాటలూ వారే అంటున్నారని విమర్శించారు. బీఆర్ఎసతో బీజేపీకి ఎలాంటి పొత్తు ఉండబోదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. మావోయిస్టు ఉద్యమానికి పట్టిన గతే బీఆర్ఎసకు పడుతుందని బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొండపల్లి సీతారామయ్య 4 దశాబ్దాల కిందట నిర్వహించిన 'జగిత్యాల జైత్రయాత్ర' 2026 మార్చిలో ఎలాగైతే ముగిసిపోయిందో, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన 'జగిత్యాల జైత్రయాత్ర'కు కూడా అదే గతి పడుతుందని అన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌ల మధ్య ఆర్థిక బంధం ఉందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన కంపెనీకే మూసీ ప్రాజెక్టును కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు, నిర్మాణం, వ్యయంపై సీబీఐ విచారణ కోరాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని చెబుతున్న కేసీఆర్ కూతురు కవితను అప్రూవర్‌గా మార్చి, ఆమె వద్ద ఉన్న ఆధారాలను సేకరించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

### బీఆర్ఎస్ చావును కేసీఆర్ చూడాలి : అర్వింద్

బీఆర్ఎస్ చావును కేసీఆర్ చూడాలన్నదే తమ కోరిక అని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.' కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లూ బతకాలి. బీఆర్ఎస్ చావును ఆయన చూడాలి. బిడ్డ జైలుకు వెళ్లడం చూసిన కేసీఆర్.. ఆయన కుమారుడు కూడా జైలుకు వెళ్లేది చూడాలి. అదే మా కోరిక' అని అన్నారు. 'ప్రపంచ రాజకీయాల్లో ట్రంప్, రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ వల్లే ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటోంది' అని ఎద్దేవా చేశారు. దరిద్రం పోయేదాకా కొట్లాడతానంటూ కేసీఆర్ చేసిన ప్రకటనపై స్పందిస్తూ.. ఆయన కుటుంబంలోని కేటీఆర్, కవిత, హరీష్, సంతోష్ రావుకు టిక్కెట్లు ఇచ్చి విదేశాలకు పంపించి వేస్తే తెలంగాణ దరిద్రం పోతుందన్నారు. ఓటీటీలో ఏడాది, రెండేళ్లకోసారి కొత్త సినిమాలు వచ్చినట్లుగానే కేసీఆర్ ఫాంహౌజ్ నుంచి బయటకు వస్తున్నారని, తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసిపోయినట్లే అని విమర్శించారు.

### మోటార్లకు మీటర్లపై కేసీఆర్‌వి అబద్ధాలు: రాంచందర్‌రావు

కరెంటు మోటార్లకు మీటర్ల ఏర్పాటుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు మండిపడ్డారు. బీజేపీ లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బహిరంగసభలు నిర్వహించాయని, కేసీఆర్, రేవంత్ రెడ్డి మాటలను చూస్తుంటే.. వారిలో ఉన్న భయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం రూ.12లక్షల కోట్లు తెలంగాణకు ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మరో లక్షన్నర కోట్లు ఇచ్చింది. దీనిపై చర్చకు సిద్ధమా?' అని ఆయన కేసీఆర్, సీఎం రేవంత్‌లకు సవాల్ చేశారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేక ఆ రెండు పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని, ఒకరినొకరు విమర్శించుకుంటున్నట్లు నటిస్తూనే లోపల మాత్రం అవినీతి నుంచి ఒకరినొకరు కాపాడుకుంటున్నాయన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ తీరును నిరసిస్తూ 'జన్ ఆక్రోష్' పేరుతో ఈనెల 23న జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి దోమల్‌గూడ, ఇందిరా పార్క్ వరకు బీజేపీ పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# విధ్వంసానికి కేరాఫ్ కేసీఆర్

**మళ్లీ వస్తే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామనడం హాస్యాస్పదం**

**2029, 2034లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే**

**రేపటి క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు: మంత్రి కోమటిరెడ్డి**

**కేసీఆర్ చావును ఎవరూ కోరుకోలేదు: అడ్లూరి లక్ష్మణ్**

**బీఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డిని ఎవరూ పట్టించుకోరు: చామల**



**నల్లగొండ, ఏప్రిల్ 21 :** పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన మాజీ సీఎం కేసీఆర్.. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామనడం హాస్యాస్పదమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లలో రూ.6లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాలా తీయించింది వారి హయాంలోనేనని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ మూడేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ ఒక్కో పథకాన్ని ప్రాధాన్య క్రమంలో అమలుచేస్తూ వస్తున్నామని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ఆధునికీకరణకు అడ్డం పడితే బీఆర్ఎస్‌కు పుట్టగతులుండవని హెచ్చరించారు. 2029 మాత్రమే కాదు.. 2034 ఎన్నికల్లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్సే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీవన్‌రెడ్డి లాంటి వ్యక్తులు బీఆర్ఎస్‌లో చేరడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ నెల 23న నిర్వహించనున్న క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు ఉంటాయని, రాష్ట్ర ప్రగతిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన అన్నారు. కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదని, ఆయనను వ్యక్తిగతంగా విమర్శించలేదని, ప్రజా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అనేక సందర్భాల్లో విజ్ఞప్తి చేశామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారు పోవాలని అంటున్నారని, ఎందుకు పోవాలని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డి పండగ.. సోమవారంతో ముగిసిపోయిందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. జీవన్‌రెడ్డి.. కాంగ్రెస్‌లో అలిగినట్లు అక్కడ అలిగితే ఎవరూ పట్టించుకోరని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. రాహు, కేతువులంటున్న బండి సంజయ్.. ఏ గ్రహానికి చెందినవారని ప్రశ్నించారు. కాళేశ్వరం కేసును తెలంగాణ ప్రభుత్వం గత ఆగస్టులోనే సీబీఐకి అప్పగించిందని, అయినా ఇప్పటి వరకు ఎందుకు విచారణ చేయలేదంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నిలదీశారు. నమ్మించి మోసం చేయడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని ఎంపీ మల్లు రవి అన్నారు. రావణుడి చేతిలో విభీషణుడు భంగపడ్డట్లు జీవన్ రెడ్డి కూడా కేసీఆర్ చేతుల్లో మోసపోవడం ఖాయమని పేర్కొన్నారు. తాను చెప్పినట్లుగా వినలేదని చెప్పి జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడారని, తద్వారా 42 ఏళ్ల ప్రతిష్ఠను దిగజార్చుకున్నారని విమర్శించారు.

### అలిశెట్టి ప్రభాకర్ ఆత్మ ఘోషిస్తుంది: వీరేశం

జగిత్యాల సభలో రచయిత అలిశెట్టి ప్రభాకర్ పేరును, ఆయన రచనను ప్రస్తావించిన కేసీఆర్.. తనకు ఆపాదించుకుని మాట్లాడారని, ఇందుకుగాను అలిశెట్టి ప్రభాకర్ ఆత్మ ఘోషిస్తుందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. అసెంబ్లీ మీడియా హాల్లో ఆయన మాట్లాడుతూ.. వాస్తవానికి దొరల గడీలను బద్దలు కొట్టాలని ప్రభాకర్ రచనలు చేశారని చెప్పారు. కేసీఆర్ ప్రసంగం మొత్తం పిట్టకథలు, ఉత్తమాటలని, అందులో విషం చిమ్మడం తప్ప విషయం లేదన్నారు. జీవన్‌రెడ్డి సొంతంగా గెలిచే నాయకుడు కాదని, పార్టీ గాలి వీస్తే గెలిచే నాయకుడని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆయనకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చి ఆర్థిక సాయం చేసినా గెలవలేదని విమర్శించారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ సొమ్ము తిన్న ఆయన.. ఒక్క నాయకుడిని కూడా ఎదగనివ్వలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్, జీవన్‌రెడ్డిల వల్ల ఒరిగేది ఏమీ లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్ అన్నారు. తెలంగాణలో కేసీఆర్ అధ్యాయం ముగిసిపోయిందన్నారు. బీఆర్ఎసలో పొన్నాలకు పట్టిన గతే జీవన్‌రెడ్డికీ పడుతుందని పేర్కొన్నారు. ఢిల్లీ యాత్రకు సంబంధించి హరీశ్‌రావు బండారం బట్టబయలు కావడంతో.. దాన్ని కప్పి పుచ్చుకునేందుకు కాళేశ్వరం కథలు చెబుతున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. ఎవరైనా కోర్టు తీర్పు వచ్చాక అప్పీల్‌కు వెళతారని, కానీ హరీశ్‌రావు ముందే ఎందుకు హడావుడి చేస్తున్నారని ఒక ప్రకటనలో ఆయన ప్రశ్నించారు.

# బిఆర్ఎస్‌వి ఉత్తికథలు కాంగ్రెస్‌వి పిట్టకథలు

**ఓటమికి ఆత్మవిమర్శ చేసుకోకుండా నేటికీ ప్రజలనే బద్నామ్ చేస్తారా ?**

**వృద్ధుడిని పార్టీలో చేర్చుకొని పునర్నిర్మాణ యజ్ఞమా?**

**బీఆర్ఎస్ ఉత్తి కథలు చెప్తే.. కాంగ్రెస్ పార్టీవి పిట్టకథలు: కవిత**

**25న పార్టీ ఆవిర్భావోత్సవానికి రావాలని ప్రజలకు పిలుపు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ ::** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైరయ్యారు. ముఖ్యంగా జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభపై తీవ్ర విమర్శలు చేశారు. జగిత్యాల సభలో ఓ వృద్ధుడిని పార్టీలో చేర్చుకొని తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం చేస్తామని చెబుతున్నారంటే... వెయ్యేళ్లయినా సరే బీఆర్ఎస్ మారదని కవిత విమర్శించారు. బీఆర్ఎస్ ఆలోచనా విధానాన్ని మేధావులు, విద్యావేత్తలు అర్థం చేసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ఉత్తి కథలు చెబుతుంటే, కాంగ్రెస్ పార్టీ పిట్ట కథలు చెబుతోందని దుయ్యబట్టారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమిపై బీఆర్ఎస్ ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదని, ప్రజలే తప్పు చేశారంటూ నేటికీ ప్రజలను చులకన చేసి మాట్లాడుతున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఓటమికి ప్రజలే కారణమని ఇప్పటికీ వారినే బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు. 75 ఏళ్లు వృద్ధుడిని పార్టీలో చేర్చుకొని రాజకీయ పునరేకీకరణ అంటున్నారని, ఆయనకు 25 ఏళ్ల తగ్గిపోయాయని, నవ యువకుడని అంటున్నారని ఎద్దేవా చేశారు. జీవన్ రెడ్డిని యువకుడంటే రాష్ట్రంలోని యువత పరిస్థితేంటి అని ప్రశ్నించారు. తెలంగాణకు పచ్చి వ్యతిరేకి అయిన జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమ నాయకత్వం రెండుసార్లు పదవులకు రాజీనామా చేసినప్పుడు వైఎస్ నాయకత్వం ఉంటే చాలని, ప్రత్యేక రాష్ట్రం ఎందుకని ప్రశ్నించిన వ్యక్తి జీవన్ రెడ్డి అని గుర్తు చేశారు. అలాగే, ఉద్యమ నాయకత్వంపై రెండుసార్లు ఉప ఎన్నికల్లో పోటీచేసిన వ్యక్తి జీవన్‌రెడ్డి అని చెప్పారు. జగిత్యాల బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకత్వం పల్లెత్తు మాట అనకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని కవిత ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో ఆడబిడ్డలకు ఎప్పుడూ గౌరవం ఉండదని, అందుకే మహిళా కోటా బిల్లు వీగిపోయినా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ఒకేరోజు భారీ బహిరంగ సభలు పెట్టి బలప్రదర్శనకు దిగాయని, ప్రజా సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

### గుంట నక్కతో.. గుంపు మేస్త్రీ డీల్..!

ఢిల్లీలో ఎవరెవరిని కలిశారో చెప్పాలా ? అని బెదిరిస్తూ.. గుంట నక్కతో.. గుంపుమేస్త్రీ డీల్ మాట్లాడుకున్నారని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గుంట నక్క ఆర్ఎస్ఎస్ పెద్దలను కలవడానికి ఢిల్లీ వెళ్లారని గుంపుమేస్త్రీ అంటున్నారని.. ఆర్ఎస్ఎస్ పెద్దలను కలవడానికి బీఆర్ఎస్ నాయకుడు వెళ్తే ముఖ్యమంత్రిగా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మీపై లేదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో ఏదో జరగబోతుందని కోర్టు తీర్పులను ప్రభావితం చేసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. ఫలానా కేసులో ఇలాంటి తీర్పు రాబోతుందని ముఖ్యమంత్రి చెప్పడం ఏమిటని నిలదీశారు. ఇక, ప్రజల విషయంలో బీఆర్ఎస్ ఏవిధంగా లెక్కలేనితనం ప్రదర్శిస్తుందో అదే లెక్కలేనితనాన్ని కాంగ్రెస్ కూడా ప్రదర్శిస్తోందన్నారు. పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ ఎలా చెప్తారు?రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అని కవిత నిలదీశారు. కాగా, తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని.. ఈనెల 25న తమ కొత్తపార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి ప్రజలందరికీ ఆహ్వానం పలుకుతున్నామని కవిత పేర్కొన్నారు.

### కవిత సభకు జోరుగా ఏర్పాట్లు..

మేడ్చల్: మేడ్చల్ జిల్లాలోని మునిరాబాద్ గ్రామ పరిధిలో కవిత కొత్త పార్టీ ఆవిర్భావ సభకు సంబంధించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. మునిరాబాద్‌లో ఆధ్య ఫంక్షన్‌హాల్‌లో పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనున్నారు. 25 వేల మంది కార్యక్రమానికి వస్తారని అంచనా. మేడ్చల్ జాతీయ రహదారి బోయినపల్లి నుంచిఓఆర్ఆర్ వరకు కవిత అభిమానులు ఇప్పటికే భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు.

# 27న బీఆర్ఎస్ ప్రత్యేక సమావేశం

## పార్టీ సంస్థాగత నిర్మాణం, తాజా రాజకీయాలపై చర్చ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, పార్టీ రజతోత్సవ సంబరాల ముగింపును పురస్కరించుకొని ఈనెల 27న ఆ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నేతలందరూ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సంస్థాగత నిర్మాణం, పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాల్సిన అంశాలపై కేసీఆర్ మాట్లాడనున్నారు. ముఖ్యంగా పార్టీ సభ్యత్వాల నమోదు, పునరుద్ధరణ వంటి అంశాలపైనా సుదీర్ఘంగా చర్చించనున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ క్యాడర్‌ను ముందుకు తీసుకెళ్లడం, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసే అంశాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై కూడా ఈ భేటీలో స్పష్టతరానుంది. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ ఆదేశించింది. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లను కూడా ఈ భేటీకి ఆహ్వానించినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

# 'కేవైసీ'లో నిర్లక్ష్యంతోనే మ్యూల్ ఖాతాలు

## నేరగాళ్లకు సహకరించే బ్యాంకు అధికారులను బ్లాక్‌లిస్టులో పెట్టాలి.. ఆర్బీఐ గవర్నర్‌కు సీపీ సజ్జనార్ లేఖ

**ప్రజా దీవెన, హైదరాబాద్ ::** సైబర్ నేరాలను అరికట్టాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. వందల కేసుల్లో సైబర్ నేరస్థులకు బ్యాంకు అధికారులే సహకరిస్తున్నట్లు తేలిందన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు లేఖ రాసినట్లు తెలిపారు. అమాయకుల పేర్లతో సృష్టిస్తున్న 'మ్యూల్ ఖాతాలు' సైబర్ మోసాలకు కేంద్ర బిందువుగా మారాయని పేర్కొన్నారు. పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస'లో వెలుగుచూసిన విషయాలను లేఖలో వివరించారు. ఖాతాలు తెరిచే సమయంలో కేవైసీ ధ్రువీకరణలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ప్రస్తావించారు.

# ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**ఆయనవి దిగజారుడు వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి**

**అలాంటి భాష అనుచితం: బండి సంజయ్, లక్ష్మణ్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ప్రధాని మోదీని 'తీవ్రవాది'గా సంబోధించడం దేశ ప్రజలను అవమానించడమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. మూడోసారి ప్రధానిగా సేవలందిస్తున్న మోదీకి 25 ఏళ్ల పాలనా అనుభవం ఉందని ఆయన పేర్కొన్నారు. జకీర్ నాయిక్‌ను 'శాంతి దూత'గా పేర్కొనడమేంటీ? అని ఆయన నిలదీశారు. మల్లికార్జున ఖర్గే.. ప్రధాని మోదీపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మోదీని ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని ఖర్గే గుర్తుపెట్టుకుని ఉంటే బాగుండేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానిపై పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందన్నారు. ఖర్గే వ్యాఖ్యలు పూర్తిగా అవమానకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. 'ప్రధానిని 'టెర్రరిస్ట్' అని సంబోధించడం అవమానకరం. ఇలాంటి భాష ప్రజల తీర్పును అవమానపరుస్తుంది' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీపై ఖర్గే వ్యాఖ్యలు అనుచితమైనవని, ఆమోదయోగ్యం కానివని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. ఖర్గే, ఎంకే స్టాలిన్, రాహుల్‌గాంధీ దేశప్రజలకు క్షమాపణ చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# మోదీ కేడీ

## ఆయనో అబద్ధాలకోరు.. మహిళా వ్యతిరేకి

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యలు



**చెన్నై, ఏప్రిల్ 21 :** ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయనను ఓ ఉగ్రవాది అంటూ సంభోదించారు. అలాంటి వ్యక్తితో అన్నాడీఎంకే పార్టీ ఎలా పొత్తు పెట్టుకుంటుందని ప్రశ్నించారు. మరో రెండు రోజుల్లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం చెన్నైలో కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఖర్గే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మోదీ సమానత్వాన్ని విశ్వసించరు. ఆయన పార్టీ కూడా సమానత్వాన్ని, న్యాయాన్ని విశ్వసించదు. అలాంటి వారితో చేతులు కలిపి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారు' అంటూ అన్నాడీఎంకేపై ఖర్గే మండిపడ్డారు. తమిళనాడు ఎన్నికలను బీజేపీ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా ఖర్గే అభివర్ణించారు.

#### ప్రధానమంత్రిని ఉగ్రవాది అనలేదు: ఖర్గే

ప్రధానిని 'ఉగ్రవాది' అనడంపై విలేకరులు ప్రశ్నించగా.. ఆయనను ఉగ్రవాది అని తాను అనలేదని, ప్రత్యర్థులను మోదీ భయపెడుతున్నారని అన్నానని ఖర్గే వివరణ ఇచ్చారు. 'ఐటీ, ఈడీ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నందున మోదీ ఎల్లప్పుడూ మమ్మల్ని భయపెడుతున్నారని అన్నాను. ఆయనో అబద్ధాలకోరు. మహిళా వ్యతిరేకి, పేదల వ్యతిరేకి. మోదీని నమ్మొద్దు. గత 12 ఏళ్లలో దేశ ప్రజలకు ఆయన చేసిందేమీ లేదు' అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్-డీఎంకే కూటమికే ఓటు వేయాలని తమిళనాడు ప్రజలను ఖర్గే కోరారు.

#### ఖర్గే క్షమాపణ చెప్పాలి: బీజేపీ

ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. 'కాంగ్రెస్ పార్టీ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. దేశప్రజలు ఎన్నుకున్న ప్రధానిని వారు ఉగ్రవాది అంటున్నారు. ప్రధానిని, దేశ ప్రజలను అవమానించినందుకు ఖర్గే క్షమాపణ చెప్పాలి. ఖర్గే, రాహుల్ గాంధీలను ప్రజలు క్షమించరు. తమిళనాడు ఎన్నికల్లో అన్నాడీఎంకే-బీజేపీ కూటమికి ఓటు వేయడం ద్వారా వారికి తగిన గుణపాఠం చెబుతారు' అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సీఎం స్టాలిన్ కూడా క్షమాపణ చెప్పాలని గోయల్ డిమాండ్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడి అని అందులో పేర్కొంది.

#### బెంగాల్లో 2.5 లక్షల కేంద్ర బలగాలు!

పశ్చిమ బెంగాల్లో తొలి దశ పోలింగ్ ముంగిట మరో రాజకీయ వివాదం తలెత్తింది. హింసాకాండను నిరోధించడానికి ఎన్నికల కమిషన్(ఈసీ) అసాధారణ రీతిలో దాదాపు 2.4 లక్షల మంది కేంద్ర పారామిలిటరీ జవాన్లను (2,400 కంపెనీలు) రాష్ట్రంలో మోహరించింది. దీనిపై పాలక టీఎంసీ కేంద్రప్రభుత్వంపై విరుచుకుపడింది. మిలిటరీ ద్వారా రాష్ట్రాన్ని హస్తగతం చేసుకోవాలని మోదీ సర్కారు భావిస్తోందని ఆరోపించింది. బెంగాల్లో 152 అసెంబ్లీ స్థానాల్లో గురువారం తొలి దశ పోలింగ్ జరగనుంది. కేంద్ర బలగాలన్నీ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లుగా వాటి మోహరింపు ఉందని రాజకీయ వ్యాఖ్యాత చంద్రకుమార్ బోస్ అన్నారు. అయితే, ఎన్నికల వేళ గతంలో చాలా హింస జరిగిందని, ఈసారి అలా జరగవద్దనే భారీగా బలగాలను మోహరించామని ఈసీ తెలిపింది.

## మూగవోయిన మైకులు

### 2 కీలక రాష్ట్రాల్లో రేపే పోలింగ్

తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు గురువారం ఒకే దఫాలో పోలింగ్ జరుగనుంది. 294 స్థానాల బెంగాల్ అసెంబ్లీలో తొలి విడతలో గురువారం 152 సీట్లకు ఎన్నికలు జరుగనున్నాయి. రాజకీయ పార్టీల విస్తృత ప్రచారం మంగళవారం సాయంత్రం పరిసమాప్తమైంది. తమిళనాడులో 5.73కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించనున్నారు. 234 సీట్లకు 4,023 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. డీఎంకే సారథ్యంలోని పాలక ఇండీ కూటమి, అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏ, సినీ హీరో విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. తమిళనాడులోని మొత్తం 234 స్థానాల్లో డీఎంకే 164 చోట్ల పోటీచేస్తోంది. కాంగ్రెస్ 28 చోట్ల బరిలో ఉంది. అన్నాడీఎంకే 169 చోట్ల అభ్యర్థులను నిలిపింది. బీజేపీ 27స్థానాల్లో పోటీలో ఉంది. విజయ్ టీవీకే పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇక, బెంగాల్‌లో తొలి దశలో 3.60 కోట్ల మంది ఓటర్లు పాలుపంచుకోనున్నారు. 1,478 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

## తమిళనాడు ఘటన తరహాలో కేరళలో ఘటన

### బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

### ఆరుగురు మృతి..40 మందికి గాయాలు

**తిరువనంతపురం :** తమిళనాడు విరుదునగర్‌లోని బాణసంచాలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటన మరువక ముందే.. కేరళలో మరో విషాదం నెలకొంది. త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా ఉత్పత్తి కేంద్రంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతిచెందారు. మరో 40 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరిలో 8 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. త్రిస్సూర్ తిరువంబడిలోని ఓ బాణసంచా తయారీ యూనిట్లో ఈ సంఘటన జరిగింది. ఈనెల 24న జరగాల్సిన నమూనా బాణసంచా కోసం ఆ కేంద్రంలో సామగ్రిని ఉత్పత్తి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో ఆ శబ్దం సుమారు కొన్ని కిలోమీటర్ల మేర వినిపించినట్టు స్థానికులు తెలిపారు. తొలుత దీన్ని భూప్రకంపనలుగా భావించినట్టు వారు తెలిపారు. పేలుడు అనంతరం ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే.. నల్లటి పొగలు, మరోసారి పేలుడు సంభవించిన కారణంగా సహాయక చర్యలు కష్టతరంగా మారాయని అక్కడి అధికారులు వెల్లడించారు. ఆ యూనిట్లో పేలని బాణసంచా పదార్థాలు ఇంకా ఉన్నాయనే అనుమానంతో.. అత్యంత జాగ్రత్తగా సహాయక కార్యకలాపాలు సాగుతున్నాయి. పేలుడుకు గల కచ్చితమైన కారణాలేమిటో ఇంకా తెలియరాలేదు.

## త్రిస్సూర్ బాణసంచా పరిశ్రమ పేలుడు ఘటన

### 13కు చేరిన మృతుల సంఖ్య

**తిరువనంతపురం :** కేరళ త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించిన ఘటనలో మృతుల సంఖ్య 13 కు చేరింది. 30 మంది గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. పూరం వేడుక కోసం ముండతికోడ్‌లో నిల్వ ఉంచిన బాణసంచా కేంద్రాల్లో ఈ ప్రమాదం జరిగింది. స్థానికంగా పంటపొలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్‌లలో బాణసంచా తయారు చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, ఘటన సమయంలో మొత్తం అక్కడ ఎంతమంది కార్మికులు ఉన్నారనే విషయంపై స్పష్టత లేనప్పటికీ.. వారి కోసం తెప్పించిన ఆహార ప్యాకెట్ల ఆధారంగా దాదాపు 40 మంది ఉండవచ్చని అధికారులు అంచనా వేశారు. సమీప ప్రాంతాల్లోనూ బాణసంచా నిల్వ కేంద్రాలు ఉండటం, వరుసగా పేలుడు జరగడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిందని రెస్క్యూ బృందాలు వెల్లడించాయి. అయితే, అధిక ఉష్ణోగ్రతలు ప్రమాదానికి ఓ కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. బాణసంచా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు స్థానిక మెడికల్ కాలేజీలో ఏర్పాట్లు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ అధికారులకు సూచించారు. తీవ్రంగా గాయాలైన బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఇతర రాష్ట్రాల వైద్య నిపుణుల సాయం తీసుకోవాలని సూచించారు.

## రీల్స్ మోజులో బిల్డింగ్‌పై నుంచి పడ్డ బాలుడు

### చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** గంటలు తరబడి రీల్స్ స్క్రోల్ చేస్తూ టైం వేస్ట్ చేసేవారు కొందరైతే... రీల్స్ కోసం రిస్క్ చేసి ప్రాణాల మీదకు తెచుకునేవారు మరికొందరు. రీల్స్ కోసం రిస్క్ చేసి మరో బాలుడు ప్రాణాలు వదిలాడు. హైదరాబాద్ లో దారుణం జరిగింది. సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ బిల్డింగ్ పై నుంచి జారిపడి బాలుడు మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్ లోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ గాంధీ బొమ్మ బస్తీకి చెందిన 14 ఏళ్ళ బాలుడు మితున్ రీల్స్ చేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మిథున్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మితున్ బిల్డింగ్ మీద నుంచి కిందపడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. బాలుడి మృతదేహాన్ని బీహార్ కు తరలిస్తున్నారు బంధువులు. మితున్ మృతితో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎంపిటిసి, జడ్పిటిసిలకు సిద్ధం కండి

### కాంగ్రెస్ కార్యకర్తలకు దామోదర సూచన

**సంగారెడ్డి,ఏప్రిల్ 21 :** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకుల్లో వర్గపోరు ఉంటే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలమని.. కార్యకర్తలే ధైర్యం, స్థైర్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో సిద్ధాంతాలు, విశ్వాసం తక్కువని... అవకాశవాదం ఎక్కువన్నారు. ఎప్పుడూ శత్రువుని తక్కువ అంచనా వేయకూడదని సూచించారు. 70 వేల ఉద్యోగాలను ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసిందని వెల్లడించారు. ఆరోగ్య శాఖలో ఇంకో 3 నెలల్లో మొత్తం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో సింగూరు ప్రాజెక్ట్‌ను టూరిజం స్పాట్‌గా మారుస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.



## చర్చలపై సందిగ్ధం!

### ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ ప్రతినిధుల భేటీకి ఏర్పాట్లు

### బుధవారమే చర్చలు జరుగుతాయన్నా.. పాకిస్థాన్‌కు చేరుకోని ఇరుదేశాల నేతలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** అమెరికా, ఇరాన్ మధ్య మలివిడత చర్చల కోసం రంగం సిద్ధమైనా.. చివరి నిమిషంలో గందరగోళం నెలకొంది. కాల్పుల విరమణ గడువు ముగుస్తుండటం, ఇరాన్ నౌకను అమెరికా సేనలు స్వాధీనం చేసుకోవడంతో యుద్ధం మళ్లీ మొదలవుతుందేమోనన్న ఆందోళన మధ్య.. శాంతి చర్చల దిశగా మంగళవారం అడుగులు పడ్డాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే మలివిడత చర్చలు జరుగుతాయని సంకేతాలు వచ్చాయి. అమెరికా నుంచి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర ప్రతినిధులు, ఇరాన్ నుంచి పార్లమెంటు స్పీకర్ ఘలీబఫ్, ఇతర ప్రతినిధులు బుధవారం తెల్లవారుజామున ఇస్లామాబాద్‌కు చేరుకోనున్నట్టు పాకిస్థాన్ దౌత్యవర్గాలు తెలిపాయి. కానీ చర్చల్లో పాల్గొనడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని రాత్రి 10గంటల సమయంలో ఇరాన్ టీవీ వెల్లడించింది. మంగళవారం అర్ధరాత్రి దాటినా అమెరికా నుంచిగానీ, ఇటు ఇరాన్ నుంచి గానీ నేతలు ఇస్లామాబాద్‌కు బయలుదేరలేదు.

#### కాల్పుల విరమణపై గందరగోళం

యుద్ధ విరమణ కోసం ఇస్లామాబాద్‌లో జరిగిన తొలి దఫా ఉన్నతస్థాయి చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. దీనితో ఇరాన్ పోర్టులు, నౌకలను అమెరికా దిగ్బంధించడంతో ఉద్రిక్తత పెరిగింది. యుద్ధం మళ్లీ మొదలవుతుందేమోనన్న ఆందోళన నెలకొంది. దానికితోడు అమెరికా, ఇరాన్ మధ్య ఏప్రిల్ 8వ తేదీన మొదలైన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం గడువు బుధవారం ఉదయంతో ముగియనుంది. అయితే చర్చల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో కాల్పుల విరమణను మరికొంత కాలం పొడిగించే అవకాశం ఉందని దౌత్యవర్గాలు వెల్లడించాయి. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు ఫలవంతంగా జరిగి, ఒప్పందం కుదిరే దశకు చేరితే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా చర్చల్లో పాల్గొనే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇస్లామాబాద్‌కు చేరుకుని ప్రత్యక్షంగా గానీ, వర్చువల్‌గా పాల్గొనడంగానీ జరిగే అవకాశం ఉ ందని తెలిసింది. చర్చల్లో పాల్గొంటున్న కీలక పాకిస్థానీ దౌత్యవేత్తలను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ ఈ వివరాలను వెల్లడించింది. అయితే అంతకుముందు, ఇరాన్‌ను అమెరికా లొంగదీసుకోవాలని చూస్తోందని, అలాంటి బెదిరింపుల మధ్య చర్చలను అంగీకరించబోమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘలీబఫ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "2వారాల్లో మేం యుద్ధ రంగంలోకి సరికొత్త ఆయుధాలను తెచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నాం. యుద్ధం కొనసాగే పరిస్థితి తలెత్తితే బయటికి తీస్తాం" అని హెచ్చరించారు.

#### చైనా నుంచి ఇరాన్‌కు క్షిపణి రసాయనాలు!

అమెరికా నావికాదళం స్వాధీనం చేసుకున్న ఇరాన్ నౌక 'తౌస్కా'లో.. చైనా నుంచి ఇరాన్‌కు సరఫరా అవుతున్న క్షిపణి తయారీ రసాయన పదార్థాలు ఉన్నాయని అమెరికా రిపబ్లికన్ పార్టీ నేత నిక్కీ హేలీ ఆరోపించారు. ఈ ఆరోపణలను చైనా ఖండించింది. ఆ నౌకతో తమకు సంబంధం లేదని పేర్కొంది. కాగా, ఇరాన్ చమురును సరఫరా చేస్తూ అమెరికా ఆంక్షలకు గురైన భారీ ట్యాంకర్ నౌక 'ఎంటీ టిఫానీ'ని హిందూమహాసముద్రంలో స్వాధీనం చేసుకున్నట్టు అమెరికా తెలిపింది.

#### ఒప్పందానికి రాకుంటే బాంబులే: ట్రంప్

కాల్పుల విరమణ గడువు ముగిసేలోపు ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో బాంబులు వేస్తామని ట్రంప్ హెచ్చరించారు. "ఇరాన్‌కు మంచి అవకాశం ఉంది. ఒప్పందానికి వస్తే వారి దేశాన్ని మళ్లీ గొప్పగా తీర్చిదిద్దుకోవచ్చు. లేకపోతే ఆ దేశంపై భారీగా బాంబులు వేస్తాం" అని ట్రంప్ చెప్పారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పిడి జరిగినట్టేనని, అయితే దాన్ని పరోక్షంగా సాధించామని పేర్కొన్నారు. కాల్పుల విరమణను పొడిగించే ఉద్దేశమేదీ లేదని చెప్పారు. కాల్పుల విరమణ అమలు చేసిన ఈ రెండు వారాల్లో అమెరికా మిలిటరీ ఆయుధాలన్నీ తిరిగి సిద్ధం చేసుకుందన్నారు. సైన్యం ఉత్సాహంగా ఉందని.. తాను ఆదేశించిన వెంటనే దాడి చేసేందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధమైందని చెప్పారు.

## తెలంగాణ నుంచి 8 కొత్త రైళ్లు

### తిరుపతి, తిరుచానూరు, శీగంగానగర్, జైపూర్, భువనేశ్వర్‌లకు సర్వీసులు

### రైల్వేశాఖ ప్రకటన.. కిషన్‌రెడ్డి హర్షం

### ఇప్పటిదాకా ఈ ప్రత్యేక రైళ్లన్నీ ఇక రెగ్యులర్ రైళ్లు.. రైల్వే అధికారుల వెల్లడి



**న్యూఢిల్లీ, హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 21 :** రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని వివిధ స్టేషన్ల నుంచి ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి ఏపీలోని తిరుపతి, తిరుచానూరు, రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్, జైపూర్, ఒడిశాలోని భువనేశ్వర్‌కు కొత్త రైళ్లను నడనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ తెలిపిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వీటిలో తిరుపతి, తిరుచానూరు వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకోసం 5 రైళ్లు కొత్తగా అందుబాటులోకి రానున్నాయి. దీంతోపాటుగా భువనేశ్వర్, జైపూర్, శ్రీగంగానగర్ వంటి సుదూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు లబ్ధి చేకూరనుంది. రైల్వే శాఖ నిర్ణయం పట్ల ఎక్స్ వేదికగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా ఇప్పటికే ఈ ప్రత్యేక రైళ్లు ఆయా ప్రాంతాల నుంచి నడుస్తున్నాయని, ఈ ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ రైళ్లుగా మార్చాలని రైల్వేశాఖ నిర్ణయించిందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు రెగ్యులర్ రైళ్లుగా మారడంతో ప్రయాణికులపై అదనపు చార్జీల భారం ఉండదని వెల్లడించారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# సంక్షేమ వసతి గృహాలలో సమస్యలపై నివేదికలు అందించాలి

**వేసవి సెలవులలో వసతి గృహాలలో ఉన్న రిపేర్లను పరిష్కరించాలి.**





**సూర్యాపేట, ప్రజాదీవెన :** సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సూర్యాపేటలోని కేజీవిబిని కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెస్ కమిటీలు సక్రమంగా రిజిస్టర్ మెంటెయిన్ చేయాలని, రోజు వారీగా స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో పాటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో రిపేర్లను గుర్తించి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.. రిపేర్ల కోసం నివేదికను అందించాలని తెలిపారు.గతంలో కంటే ప్రస్తుతం వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. వేసవి సెలవుల నేపథ్యంలో వసతి గృహాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వసతి గృహాలలో రెగ్యులర్ గా పేరెంట్స్, టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థుల సమస్యలపై చర్చించుకోవాలని సూచించారు.. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం వంట శాల, స్టోర్ గదులను, లివింగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీవిబిలో ఫ్యాన్లు, మైనర్ రిపేర్ల కోసం కలెక్టర్ అవైలబుల్ నిధుల నుండి రూ.50వేలు అందించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిబేట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఓ.నారాయణమ్మ, జిసిడిఓ పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాదారం కలాన్‌లో ముందస్తు బడిబాట



**శాలిగౌరారం, ఏప్రిల్ 21:** శాలిగౌరారం మండలం మాదారం (కలాన్ ) జిల్లా పరిషత్తు ఉపాధ్యాయ బృందం సోమవారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులను ఇంటింటికీ వెళ్లి కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పరశు రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని, తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ఆయన కోరారు. పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆదిలక్ష్మి ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబూబ్ రెడ్డి, లోకనాథం, ఉమాదేవి, అండాలు, మైబు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో యుద్ధ ప్రాతిపదిక ధాన్యం కొనుగోలు

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ఆదేశం**



**ప్రజా దీవెన,నల్లగొండ :** యుద్ధ ప్రా తిపదిక కాకుండా ఇప్పుడు "స్మార్ట్ ప్రాతిపదిక ధాన్యం కొనుగోలు వే గంగా చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మంత్రి ధాన్యం కొ నుగోళ్లు ఇకపై -ూ× ఆధారిత ప్లానిం గ్‌తో వేగవంతం చేయాలని రియల్‌టైమ్ డేటా ఆధారంగా ఏ గ్రామా ల్లో ఎక్కువ దిగుబడి వస్తుందో ముందుగానే అంచనా వేసి, అక్క డికి ఆటోమేటె డ్ లారీలు పంపే వి ధానం అమలు చేయాలని ఆదేశిం చారు. ఇందిరా భవన్‌లో జరిగిన ధాన్యం కొనుగోళ్ల కీలక సమీక్ష సమావేశశీ లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, జి ల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జే సీ శ్రీనివాస్ ఇతర అధికారులతో క లిసి "స్మార్ట్ రబీ గ్రెయిన్ మిషన్" ప్రారంభించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి అవసర మైనన్ని వాహనాలు మాత్రమే కా కుండా డ్రోన్ సర్వైలెన్స్‌తో ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తూ రాత్రి, పగలు ఎ ల్ ఈడి (రాజుణ) లైటింగ్‌తో ధాన్యం తరలింపు కొనసాగించాలని సూ చించారు.

రోడ్లపై ధాన్యం పోకుండా, అవసర మైతే సమీప పాఠశాలలు, ఫంక్షన్ హాల్స్‌ను తాత్కాలిక స్మార్ట్ సెంటర్లుగా మార్చే ప్రణాళిక సిద్ధమైంది. ప్రతి కేంద్రంలో తాగునీరు, నీడ, వి శ్రాంతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు రైతు ల సౌకర్యం ఇప్పుడు ప్రాధాన్యత తో కూడుకున్నదని చెప్పారు. నల్లగొండ నియోజకవర్గంలో ఈ సీజన్‌లో సుమారు 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అ వకాశం ఉందని అధికారులు వె ల్ల డించగా అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రె డ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పౌర స రఫరాలు, వ్యవసాయం, మార్కె టింగ్, రవాణా శాఖల అధికారు లు, మిల్లర్లతో కలిసి పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.



# ఏఎంఆర్‌పి లైనింగ్‌తో నీటిసౌకర్యం పెరిగింది

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్య,**



**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ జిల్లాలో ఏఎంఆర్‌పి లైనింగ్ పూర్తి కా వడం వల్ల నీటి సౌకర్యం పెరిగిందని, తద్వారా రైతులందరూ బత్తా యి నిమ్మ తోటలను తీసేసి ధాన్యా న్ని పండిస్తున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నల్ల గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చే సిన మంత్రి మీడియా ప్రతినిధు ల తో మాట్లాడుతూ రానున్న వారం, పది రోజుల్లో రబీ ధాన్యం సేకరణ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొం దించామని, షెడ్యూల్ ప్రకారం ధా న్యాన్ని కొనుగోలు చేస్తామని, జిల్లా లో 6 మిల్లులు సీజ్ చేయడం వల్ల వచ్చిన మిల్లులకే ధాన్యం ఎక్కువ గా వస్తున్నదని తెలిపారు. ఏదిఏమైనప్పటికీ రానున్నవా రం,10 రోజుల్లో 90% ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. తన నియో జకవర్గంతో పాటు, జిల్లాలో రహదారులు భవనాలశాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ఔటర్ రిం గ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్ర త్యేకించి పట్టణం లోని రోడ్లను అ భివృద్ధి చేసేందుకు చర్యలు చేప ట్టామని, హైదరాబాదులా నల్గొండ పట్టణం చుట్టూ రోడ్లను ఏర్పాటు చేస్తామని, ఎస్డిఎఫ్ నిధులతో పా టు, సిసి రోడ్లు, ఇతర పనులు న డుస్తున్నాయని ఆయన తెలిపా రు. అలాగేన్ని పార్కుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని, వే స విలో నీటి ఎద్దడి రాకుండా అవ స రమైతే ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు కృష్ణ నీటిని అందజేస్తామ ని, అందుకు తగ్గచర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. అంతకు ముందు నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను యుద్ధ ప్రా తిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ లో ని తన క్యాంపు కార్యాలయం ఇం దిరా భవన్లో జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ తో కలిసి పౌరసరఫరాలు, మార్కెటింగ్, డిఆర్డిఏ, రవాణా, కో -ఆపరేటివ్ తదితర శాఖల అధి కా రులు,రైస్ మిల్లర్లతో రబీ ధాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్ర తలను దృష్టిలో ఉంచుకొనిధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, అ న్ని కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థా యిలో లారీలను పంపించి రాత్రి , పగలు ధాన్యం కొనుగోలు చేసి అవ సరమైతే లైట్లు ఏర్పాటు చేసి ధా న్యాన్ని సేకరణ సేకరించాలని, రా నున్న వారం ,పది రోజుల్లో రబి ధా న్యం సేకరణ పూర్తి చేయాల్సిన అ వసరం ఉందని ఆదేశించారు. ఎం డల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని కొనుగోలు కేంద్రాలలో తప్పని సరిగా నీడ తాగునీరు ఏర్పాటు చే యాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని,లారీలు,హమాలీల కొర త లేకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం పరిశీలించిన ట్లయితే నల్గొండ నియోజకవర్గం లోనే 2 లక్షల 40 వేల మెట్రిక్ ట న్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉం దని, అందువల్ల నియోజకవర్గం లోని అన్ని కొనుగోలు కేంద్రాలకు వీలైనన్ని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ,ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు. ఇంకా 10 శాతం కోతలు పూర్తి కా వాల్సి ఉందని, రోడ్లపై ఎవరు ధా న్యం పోయరాదని, అవసరం అ యితే పాఠశాల భవనాలు, ఫంక్షన్ హాల్ లాంటి చోట కొనుగోలు కేం ద్రం ఏర్పాటు చేయాలని, ప్రతి కేం ద్రంలో ఒక కాంటాను అదనంగా ఉంచాలని, ఎక్కువగా ధాన్యం వ చ్చేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లా రీలు పంపించేందుకు చర్యలు తీ సుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ ను ఆదేశించారు. మంగళవారం నుండే యుద్ధ ప్రా తిపదికన రాత్రి ,పగలు కొనుగోలు ప్రారంభం చేసి, ఉన్న ధాన్యాన్ని లా రీల ద్వారా మిల్లులకు పంపిం చాలని ,మిల్లర్లు కూడా జాప్యం చేయ కుండా వెంటనే ధాన్యాన్ని దిగు మతి చేసుకొని సహకరించాలని కోరారు. కనగల్, ధర్వేశిపురం తదితరచోట్ల ఖాళీగా ఉన్న వ్యవసాయ గోదా ములలో ధాన్యం ఉంచేందుకు చ ర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శా ఖ అధికారులను ఆయన ఆదేశిం చారు. నల్గొండ మేయర్ బుర్రి చైత న్య శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెం కటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయా దేవి, డిసిఓ పత్యానాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్టీవో లావణ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరు లు ఈ సమావేశానికి హాజరయ్యా రు.

# బట్టబయలైన డిజిటల్ దుర్మార్గుల బాగోతం

**రూ. 2.6 కో ట్ల ఎస్బిఐ భారీ కుంభకోణాన్ని ఛే దించిన నల్గొండ పోలీసులు**

**ప్రజా దీవెన, దేవరకొండ:** అదొక ప్రతిష్టాత్మకమైన బ్యాంక్ అందులో ద శాబ్ద కాలంగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ ఉద్యోగి అందరినీ ఆశ్చర్యప రచే బయటి నుంచి చూ స్తే అమాయకుడు, కానీ లోపల అతను ప న్నిన పన్నాగం ఐటీ నిపుణులను సైతం విస్మయానికి గురిచేస్తోందం టే అతిశయోక్తి కాదు. నల్లగొండ జి ల్లా దేవరకొండ SBI (ACB) బ్రాం చ్‌లో జరిగిన రూ. 2.65 కోట్ల భారీ డిజిటల్ దోపిడీని నల్లగొండ పోలీ సులు అత్యంత చాకచక్యంగా ఛే దించారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన మీడియా సమా వే శంలో వివరాలు వెల్లడించారు. హౌ స్ కీపింగ్ ఉద్యోగి లెండల చక్ర పా ణికి కంప్యూటర్లపై ఉన్న పట్టును అక్రమ మార్గంలో ఉపయోగించాలని నిర్ణయించుకున్నాడు. అందుకు సూర్యాపేట SBI బ్రాంచ్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులుతో జతకట్టాడు. వీరిద్దరి ప్లాన్ చాలా పక్కాగా ఉండడం కారణం గా లాక్యాన్ని సమర్థవంతంగా నిర్ధారించుకున్నారు. ఏంఐఎస్ (MIS) సిస్టమ్ ద్వారా ఏళ్లుగా లావాదేవీలు లేని (Inactive) 10 భారీ ఖా తాలను గుర్తించి లక్ష్యంగా చేసుకున్నారు. సదరు ఆ ఖాతాదారుల వివరాల తో 'రేఖా ప్రింట్' అనే వెబ్‌సైట్ సా యంతో నకిలీ ఆధార్, పాన్ కార్డు లను సృష్టించారు.






డిజిటల్ హ్యాకిం గ్ రద్దీగా ఉన్న సమయంలో బ్యాం కు సిబ్బంది లాగిన్లను వాడుకుని, ఆ ఖాతాలకు కొత్త మొబైల్ నంబ ర్లు లింక్ చేశారు. ఆపైన్‌హచీూ యా ప్ ద్వారా కొత్త యూజర్ ఐడీలు, పిన్‌లను సృష్టించి సొమ్మును ఖాళీ చేశారు. మనీ లాండరింగ్ విష యంలో ఈ కుంభకోణంలో రికవరీ ఏజెంట్ రాంలాల్, ఫోటోగ్రాఫర్ శివ సహకారంతో అమాయకుల ఖాతా లను వాడుకుని, వారికి కమిషన్ ఆశచూపి నగదును డ్రా చేయించా రు.

**ఒక చిన్న మెయిల్.. కుప్పకూ లిన సామ్రాజ్యం**

ప్రతిదీ పక్కాగా ప్లాన్ చేసినా ఒక చిన్న సాంకేతిక లోపం వారి కొంప ముంచింది. కోటి బ్రాంచ్‌కు చెందిన ఖాతాదారుడు పల్లటి నరేందర్‌కు అక్రమంగా కేవైసి (KYC) అప్‌డేట్ జరిగినట్లు వెళ్లిన ఈ-మెయిల్ అ లర్ట్, అసలు విషయాన్ని బయటపె ట్టింది. మేనేజర్ ఫణీంద్ర నీలకంఠ వెంకట రాఘవపూడి వెంటనే పో లీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు విచా రణ చేపట్టారు. ఈ మేరకు నల్లగొం డ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పర్యవేక్షణలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస రావు నాయకత్వంలో ప్ర త్యేక బృందాలు రంగంలోకి దిగి నిందితులను అరెస్ట్ చేశాయి. హౌ స్ కీపింగ్ ఉంటూ మాస్టర్ మైం డ్ గా వ్యవహరించిన లెండల చక్ర పాణి, సూర్యాపేట బ్యాంక్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులు రికవరీ ఏజెంట్ కేతవత్ రాంలాల్, ఫోటోగ్రాఫర్ మారేపల్లి శివలను సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితులను పట్టుకున్న పోలీసు లు వారివద్ద నుంచి రూ. 2,42, 10 ,000 నగదుతో పాటు 06 స్మార్ట్ ఫోన్లు, 01 ల్యాప్‌టాప్ స్వాధీన ప ర్చుకున్నారు. ఈ మేరకు కేసును సాంకేతికతతో చాకచక్యంగా ఛేదిం చిన బృందశీలో డియస్పీ దేవర కొండఆద్వర్యంలో ూ. వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పర్యవేక్షణ నలో బి. రాజు, సబ్ ఇన్స్పెక్టర్, దే వరకొండ, కానిస్టేబుల్స్ ూ. వీరబా బు, పోలీస్ కానిస్టేబుల్ వీణ. ఫ యాజ్, SK. చాంద్ పాషా,వి. సిం హాద్రి, హోంగార్డ్,సోమ్లా, హోంగార్డ్ (డ్రైవర్)లను సమర్థవంతంగా ఛే దించి నిందితులను అరెస్ట్ చేసి నం దుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభి నందించారు. దీంతో ఈ కేసు ప్ర స్తు తం స్థానికంగా సంచలనంగా మా రిందని చెప్పవచ్చు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు

## నల్లగొండ జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ నిర్ణయం



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ జిల్లాలో అర్హులైన జర్న లిస్టు లందరికీ అక్రెడిటేషన్ కార్డులు వ చ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీపై ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నా రు. మంగళవారం తన చాంబర్లో ని ర్వహించిన జిల్లా మీడియా అ క్రిడే షన్ కమిటీ పరిచయ కార్యక్ర మం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్ర భుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉంద ని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గు ర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడి యా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నల్లగొండ జిల్లా మీడియా అక్రెడిటే షన్ కమిటీ నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గార్ల పాటి కృష్ణారెడ్డి, గుండగోని జయ శంకర్ గౌడ్, జి. వాసుదేవులు,సి హెచ్ సాంబశివారెడ్డి, ఖాజా అహ్మ ద్ ఫహీముద్దీన్, దాస్, కోటగిరి దై వాదీనం, వై. చంద్రశేఖర్ రెడ్డి, కంది భజరంగ్ ప్రసాద్, ఎన్. బాలరాజు లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తె లియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అ క్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువ సమర్పించారు. నల్గొండ ఆ ర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మల్లేశం, స మాచార శాఖ సహాయ సంచాలకు లు యు. వెంకటేశ్వర్లు ఉన్నారు.





## చిన్నారులను అభినందించిన ఎస్పి



**సూర్యాపేట ఏప్రిల్ 21 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సందర్భంగా రోడ్డు భద్రతపై వీడియో రూపొందించి రోడ్డు ప్రమాదాల నివారణ భాగస్వామ్యం కావాలని పోలీసు శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట పట్టణం జమ్మిగడ్డకు చెందిన కిరాణా దుకాణం నిర్వాహకులు నాగరాజు హెల్మెట్ వినియోగం పై అవగాహన వీడియో రూపొందించారు. వీడియో రూపొందించిన నాగరాజును మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి అభినందించారు. ఈ అవగాహన వీడియో నందు నటించిన చిన్నారులు యశస్వి, వర్ష, సుశాంత్, రవి లకు మిఠాయిలు అందజేసి శు భాకాంక్షలు తెలిపినారు. ఈ వీడియో నందు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రమాదాన్ని చక్కగా వివరించారని, ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వల్లాలలో తేనెటీగల దాడి

### వ్యక్తికి తీవ్ర గాయాలు



**శాలిగౌరారం, ఏప్రిల్ 21:** శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో సోమవారం తేనెటీగల దాడిలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. చింతకాయలు కోసేందుకు చెట్టు ఎక్కిన జోల సత్తయ్య అనే వ్యక్తిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ ఘటనతో సత్తయ్యకు ఒళ్లంతా తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది రమేశ్, సమీర్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయనను నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సత్తయ్య నకిరేకల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిసింది.

# ఉచిత పాలిటెక్నిక్ సెంటర్లో రెండో విడత మెటీరియల్ పంపిణి

## విద్యార్థులు కష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించాలి



**ప్రజా దీవెన,కోదాడ:** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (అస్క్), కోదాడ వారు నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక విద్యార్థులకు ఆస్క్ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత రెండో విడత స్టడీ మెటీరియలును మంగళవారం స్థానిక మండల సహకార కళాశాలలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాగి గురవయ్య, రిటైర్డ్ ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ కుడుముల స్వామి దాసులు పాల్గొని మెటీరియర్ పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశ పరీక్షకు సమయం తక్కువ ఉ న్నందున ఉపాధ్యాయులు చెప్పే అంశాలు జాగ్రత్తగా విని ఇంటిదగ్గర బాగా మోడల్ పేపర్స్ ప్రాక్టీస్ చేసి ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు తెచ్చుకొని మీకు నచ్చిన కోర్సు ఎంచుకొని భవిష్యత్తులో ఉ న్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి గారు, కోర్స్ కో–ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, నందిపాటి సైదులు, చేకూరి రమేష్, అమరబోయిన వెంకటరత్నం, మేళ్లచెరువు వీరభద్రం, కనుకు శ్రీకాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జనాభా గణనలో ముందస్తు గృహాల లెక్కింపు చాలా కీలకం



**శాలిగౌరారం, ఏప్రిల్ 21:** జనాభా లెక్కలు–2027 లో భాగంగా చేపట్టనున్న ముందస్తు గృహాల లెక్కింపు కోసం శాలిగౌరారం మండలంలో సోమవారం ఫీల్డ్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు ఈ ఫీల్డ్ విజిట్‌లో పాల్గొని గృహాల లెక్కింపు ప్రక్రియపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమానికి శాలిగౌరారం మండల తహసీల్దార్, సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ బిట్ల వరప్రసాద్, శాలిగౌరారం ఎం.పి.ఎస్.వో,మండల సెన్సస్ ఛార్జ్ క్లర్క్ డి. రాందాసు హాజరై ఎన్యూమరేటర్లకు దిశానిర్దేశం చేశారు. సెన్సస్–2027 లో భాగంగా ఇంటింటి సర్వేకు ముందు నిర్వహించే గృహాల లెక్కింపు చాలా కీలకమని, ప్రతి ఇంటిని నమోదు చేయాలని అధికారులు సూచించారు. ప్రజలందరూ ఎన్యూమరేటర్లకు సహకరించాలని కోరారు.

## ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా మహాసభ, అంబటి నరసయ్య వర్ధంతి సభలను జయప్రదం చేయండి

**శాలిగౌరారం, ఏప్రిల్ 21:** అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నల్లగొండ జిల్లా 11వ మహాసభ, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ అంబటి నరసయ్య 25వ వర్ధంతి సభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా నాయకులు వేముల శంకర్ ఒక ప్రకటనలో కోరారు. శాలిగౌరారం మండల పరిధిలోని ఇటుకులపహాడ్ గ్రామంలో ఏప్రిల్ 22న మధ్యాహ్నం 2 గంటలకు అఖిల భారత రైతు–కూలీ సంఘం నల్లగొండ జిల్లా 11వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి రైతులు, కూలీలు హాజరుకానున్నారని అన్నారు. మహాసభలలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతినిధులు చర్చించి భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని వివరించారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలితరం కమ్యూనిస్ట్ నాయకులు కామ్రేడ్ అంబటి నరసయ్య 25వ వర్ధంతి సందర్భంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు ఐలయ్య, ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవిలతో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని సభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రభంజనం



**ప్రజా దీవెన,కోదాడ:** సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజీ విద్యార్థులు తమ ప్రభంజనాన్ని చాటి చెప్పారు. తమ కాలేజ్ చెందిన సుమారు 50 మంది విద్యార్థులు జాతీయస్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. జాతీయస్థాయిలో కాలేజీ కు చెందిన తొండపు దీపిక 438, గాదె జస్వంత్ 540, బి. విజయ్ 2952, బి.రేవంత్ 8231, జె. సుధాకర్ 10843, ఆర్. కార్తీక్ 14410, యారబోలు. శరణ్య 15220, బీ. శిరీష 17337, పొందూరి అమృత సుధావర్షిణి 28547 ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ జీ వీ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్ లు అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జిలు ప్రవీణ్ , మౌనిక, ఇతర లెక్చరర్లు సిబ్బంది అభినందించారు.

# ఖాకీకి కళంకం

## లంచం అడిగి ఏసీబీ చిక్కిన ఇన్‌స్పెక్టర్, ఎస్సై




**ప్రజా దీవెన, వికారాబాద్:** వికారాబాద్‌లో వెలుగుచూసిన అవినీతి పర్వం బాధితుడి ధైర్యంతో బయటపడిన బాగోతం. "చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని వినే ఉంటాం. కానీ, చట్టాన్ని అమలు చే యాల్సిన వారేచట్టాన్ని అపహా స్యం చేస్తే ఇప్పుడు వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌లో చోటు చే సుకున్న ఉదంతం ఇదే ప్రశ్నను వే స్తోంది. న్యాయం చేయాల్సిన చే తులే లంచానికి ఆశపడి, ఏసీబీకి అడ్డంగా దొరికిపోయిన వైనం ఇప్పుడు జిల్లాలో కలకలం సృష్టిస్తోంది. అవినీతి నిరోధక శాఖ అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో గత నె ల వికారాబాద్ మహిళా పోలీస్ స్టే షన్‌లో క్రైమ్ నెం. 13/2026 న మోదైంది. ఈ కేసులో విచారణ పే రుతో బాధితుడిని వేధించడం మొదలుపెట్టారు అక్కడి అధికారులు. నిబంధనల ప్రకారం నోటీసులు ఇ వ్వడానికి కూడా వారు 'ధర' నిర్ణ యించారు. ఇన్‌స్పెక్టర్ బి. సరోజ, సబ్–ఇన్‌స్పెక్టర్ హెచ్. రాణి.. కేసు లో సహాయం చేస్తామని, నోటీసులు ఇస్తామని చెప్పి ఏకంగా రూ. 60,000 లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎంత బతిమా లినా వారు తగ్గలేదు. చివరికి రూ. 40,000కు ఒప్పందం కుదిరింది. మార్చి 23న స్టేషన్ లోపలే, ఇన్‌స్పెక్టర్ సమక్షంలోనే సదరు ఎస్సై రూ. 20,000లను లంచంగా తీసు కున్నారు. అయితే, మిగిలిన డ బ్బు కోసం ఆ అధికారులు పదేపదే వేధిస్తుండటంతో, విసిగిపోయిన బాధితుడు చివరకు ఏసీబీని ఆశ్ర యించారు. ఇంకేముంది ఏసీబీ ఎంట్రీ తో నిందితుల అరెస్టయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, ప్రాథమి క విచారణలో వారి 'అవినీతి భా గోతాన్ని' నిర్ధారించుకున్నారు. నిం దితులైన ఇన్‌స్పెక్టర్, ఎస్సైలపై 'నేర పూరిత దుష్ప్రవర్తన' కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. చట్టం ముందు ఎవరూ అతీతులు కారని ఈ సంఘటన మరోసారి నిరూపిం చింది.



ఇదిలా ఉండగా ప్రభుత్వ ఉద్యోగు లు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడాల్సిన పనిలేదు. మీరు నే రుగా ఏసీబీని సంప్రదించవచ్చు. మీ వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారని అధికారులు చెబు తున్నారు. టోల్–ఫ్రీ నంబర్ 1064 (ఏ సమయంలోనైనా కాల్ చేయండి), వాట్సాప్ 94404461 06 నెంబర్ లో, సోషల్ మీడియా వేదికలుగా ఫేస్‌బుక్ (Telangana ACB), ఎక్స్ (@Telangana AC B) ల ద్వారా ప్రభుత్వ కార్యాల యాల్లో మరియు బహిరంగ ప్ర దే శాల్లో ఉన్న ఏసీబీ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కూడా ఫిర్యాదు చేయ వచ్చని సూచిస్తున్నారు.

## సివిల్ సర్వీసెస్ డే వేళ.. ఆర్డీ వో ఆఫీసులో 'అవినీతి' కలకలం

**ప్రజా దీవెన, నారాయణపేట:** పరి పాలనా యంత్రాంగానికి వెన్నెముక వంటి సివిల్ సర్వెంట్లను అభినం దించుకోవాల్సిన రోజే ఒక కీలక అ ధికారి అవినీతి వలలో చిక్కుకో వ డం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. జాతీయ సివిల్ సర్వీసె స్ దినోత్సవం సందర్భంగా ప్రభు త్వాలు 'ప్రజా సేవ', 'జవాబుదా రీ తనం' గురించి గొప్పగా మాట్లాడు కుంటున్న తరుణంలో, నారాయణ పేట ఆర్డీవో రాంచందర్ నాయక్ ఏ సీబీకి చిక్కడం సంచలనం రేపింది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరా ల ప్రకారంపక్కా సమాచారం మేర కు ఏసీబీ డీఎస్పీ బాలక్రిష్ణయ్య నే తృత్వంలోని బృందం ఆర్డీవో కా ర్యాలయంపై మె–రుపు దాడులు ని ర్వహించింది. ఒక పని నిమిత్తం బాధితుడి నుంచి రూ. 25,000 లంచం తీసుకుంటుండగా, రెడ్ హ్యాండెడ్‌గా ఆర్డీవోను పట్టుకు న్నారు. ప్రస్తుతం కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నా యి. ఒకే రోజు రెండు వైరుధ్యాల ఈ ఘ టన ఒక విచిత్రమైన, బాధాకర మై న వైరుధ్యాన్ని తెరపైకి తెచ్చింది. ఒక వైపు జాతీయ సివిల్ స ర్వీసె స్ డే దేశవ్యాప్తంగా అధికారుల ని బద్ధతను, పరిపాలనా దక్షతను, ప్ర జలకు వారు చేస్తున్న సేవలను స్మ రించుకుంటూ, ఉత్తమ అ ధికారు లను సత్కరించుకుంటున్న రోజు కాగా మరోవైపు అదే ప్రభుత్వ యంత్రాంగంలోని ఓ బాధ్యతాయు త అధికారి, ప్రజల నుంచి అక్ర మం గా డబ్బులు వసూలు చేస్తూ పట్టు బడటం గమనార్హం.

### ప్రశ్నార్థకమవుతున్న 'జవాబు దారీతనం'

ప్రజా సేవలో శ్రేష్ఠత (Excellence in Governance) గురించి పాఠా లు చెప్పాల్సిన బాధ్యత కలిగిన అధికారులు, కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు లంచాల మత్తులో మునిగిపోతుండటం సామా న్యుడిని నిరాశకు గురిచేస్తోంది. 'జవా బుదారీతనం' అనే పదానికి అర్థం కేవలం ఫైళ్లపై సంతకాలు చేయడ మేనా? లేక ప్రజల కష్టాలను సొ మ్ము చేసుకోవడమా? అన్న ప్రశ్న ఇప్పుడు నారాయణపేట ప్రజల నోళ్లలో నలుగుతోంది. ప్రస్తుతం ఏసీబీ అధికారులు ఆర్డీ వో కార్యాలయంలోని కీలక రికార్డు లను పరిశీలిస్తున్నారు. రాంచందర్ నాయక్ గతంలో చేసిన లావాదేవీ లు, ఆయన ఆస్తుల వివరాలపైనా ఏసీబీ దృష్టి సారించినట్లు సమా చారం. ఈ దాడి కేవలం ఒక వ్యక్తిని పట్టుకోవడానికే పరిమితమవు తుందా, లేక ఈ కార్యాలయంలో వేళ్లూనుకున్న మరిన్ని అవినీతి బాగోతాలను బయటపెడుతుందా అనేది వేచి చూడాల్సి ఉంది.

# నామినేటెడ్ పోస్టుల్లో వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తాం

## రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** కష్టా నికి మారుపేరు వడ్డెరులని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్ల గొండ పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన అఖిలభా రత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ వడ్డెరులు నిరంతరం కష్టపడి పనిచేసే తత్వం కలిగిన వారని, చి న్న చిన్న కాంట్రాక్టు పనులతో పా టు వివిధ రంగాల్లో శ్రమించి జీవ నోపాధి పొందుతున్నారని పేర్కొ న్నారు. వడ్డెర సోదరుల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే వడ్డెరులకు రావలసిన పెండింగ్ బిల్లులన్నిం టినీ విడుదల చేశామని తెలిపా రు. వచ్చే నెలలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో వడ్డెరులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం స్పష్టం చేశారు. వడ్డెరులకు సంబంధించి సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చే బాధ్యత తనదేనని మంత్రి అ న్నారు. అలాగే నల్లగొండ జిల్లా కేం ద్రంలో నిర్మాణంలో ఉన్న వడ్డెర సంఘం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడిం చారు. ఈ సమావేశంలో దేశంలో శ్రీ జగద్గురు ఇమ్మడి సిద్ధ రామేశ్వర స్వామి, నల్లగొండ కార్పొరేషన్ కా ర్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, సభ అధ్యక్షులు అల కుంట్ల నాగరత్నం రాజు, రాష్ట్ర అ ధ్యక్షులు మంజుల రమేష్, ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్, గోగుల సరి త, వేముల సుధాకర్, గుంజ వాస్, నలగొండ 18వ డివిజన్ కార్పొరేట ర్ ఆలకుంట్ల ఝాన్సీరాణి నాగ ర త్నం రాజు, ఆలకుంట్ల నాగరాజు, గుంజ రేణుక, ఓర్సు పెంటయ్య. ఓ ర్సు రమేష్, వెంకన్న, గుర్రం కుమా రస్వామి,సూర విజయ్ పాల్గొన్నారు.

# వ్యవసాయ సీజన్‌ను దృష్టితో జిల్లాల్లో విత్తనాల సమగ్ర ప్రణాళిక

## విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: వానాకాలం వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో విత్త నాల సమగ్ర ప్రణాళికకు శ్రీకారం చుట్టినట్లు తెలంగాణ విత్తనాభివృ ద్ధి సంస్థ వెల్లడించింది. రైతులకు స మయానికి, నాణ్యతతో కూడిన వి త్తనాలు అందించడంపై ప్రత్యేక దృ ష్టి సారిస్తూ కార్యాచరణ రూపొం దించింది. జిల్లాలో సుమారు 5 ల క్షల ఎకరాల్లో వరి సాగు జరగనుం దగా, ఇందుకు దాదాపు 1.25 లక్ష ల క్వింటాళ్ల విత్తన అవసరం ఉంద ని అంచనా. ఇందులో భాగంగా తె లంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వా రా సుమారు 50 వేల క్వింటాళ్ల వి త్తనాలను సరఫరా చేయాలని ల క్ష్యంగా పెట్టుకుంది. వరి విత్తనా లతో పాటు పెసర, మినుము, కం ది వంటి పంటల విత్తనాల సరఫరా కూ చర్యలు చేపట్టింది.నల్గొండ జి ల్లాలో విత్తన డీలర్లు, సహకార సం ఘాల ప్రతినిధులతో కలెక్టర్ ఆఫీ సు మీటింగ్ హాల్ లో జరిగిన స మీక్షా సమావేశంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొ ని కీలక సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ఉత్పత్తి నుండి ధృ వీకరణ వరకు ప్రతి దశలో కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. ఆధునిక ప్రయో గశాలల్లో పరీక్షలు పూర్తి చేసిన వి త్తనాలనే మార్కెట్లో అందుబాటు లో ఉ ంచుతున్నామని చెప్పారు.

వరి సాగుకు అవసరమైన సన్న మ రియు దొడ్డు రకాల విత్తనాలను స రిపడా నిల్వలో ఉంచినట్లు ఆయ న వెల్లడించారు. ముఖ్యంగా మా ర్కెట్లో డిమాండ్ ఉన్న వివిధ రకాల విత్తనాలను ముందుగానే సిద్ధం చే సినట్లు తెలిపారు. ప్రభుత్వం అను మతించిన విత్తనాలనే విక్రయించా లని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్య లు తప్పవని హెచ్చరించారు. ప్రై వేట్ విత్తనాలపై అధికంగా ఆధా రపడకుండా రైతులను రక్షించడం అందరి బాధ్యత అని ఆయన స్ప ష్టం చేశారు. అలాగే సహకార సం ఘాలు అన్ని రకాల విత్తనాల పం పిణీలో చురుకుదనం ప్రదర్శించా లని సూచించారు. ప్రస్తుతం రా యితీ విత్తనాల పైనే దృష్టి పెట్టడం సరికాదని, రాయితీ లేని విత్తనాల ను కూడా రైతులకు అందించా ల్సిన అవసరం ఉందన్నారు. వానాకాలానికి అవసరమైన పచ్చి రొట్ట విత్తనాలను కూడా సమయా నికి సరఫరా చేసేలా ప్రణాళికలు సి ద్ధం చేసినట్లు తెలిపారు. రాబోయే కొత్త విత్తన చట్టం ద్వారా కల్తీ విత్త నాలపై నియంత్రణ పెరిగి, నిజాయి తీ గల డీలర్లు మరియు రైతులకు రక్షణ కలుగుతుందని పేర్కొన్నా రు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ సిబ్బంది, డీలర్లు మరియు సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్ర భుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు నల్లగొండ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై వీరారెడ్డి మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని గుర్తు చేశారు. ఆనాడు కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే 8 గంటల పని విధానం, సెలవు సౌకర్యాలు మరియు కనీస వేతన చట్టాలు ఏర్పడ్డాయని తెలియజేశారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని కార్పొరేట్ అనుకూల 4'లేబర్ కోడ్‌లు'గా మార్చడం కార్మిక వర్గానికి పెను ప్రమాదమని హెచ్చరించారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే వెసులుబాటును ఈ కోడ్‌లు కల్పిస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన సంఘటితమయ్యే హక్కు, నిరసన హక్కు, సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే అధికారాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలు యాజమాన్య భద్రత కవచాలుగా మారడం శోచనియం అన్నారు. లేబర్ కోడ్స్ అమలవుతున్న నేపథ్యంలో దేశంలో పెరిగిన ద్రవ్యల్గణం, ఇండ్ల అద్దెలు,ఆహార ధరలు, పిల్లల చదువులు, వైద్యం ఖర్చులు కార్మికులకు మోయలేని భారాలైన నేపథ్యంలో కార్మికుల సంఘటితమై తమ బ్రతుకులు మార్చుకోవడం కొసం ఈ మేడే ను ఉ ద్యమంగా వాడవాడలా గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి మే డే జెండాలను ఎగురవేసి పోరాట స్ఫూర్తిని పెంపొందించాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య,జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, నలగొండ తిప్పర్తి మండల కన్వీనర్ లు పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, జంజరాల శ్రీనివాస్, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, సుంకరబోయిన వెంకన్న, వివిధ రంగాల నాయ కు లు వెంబడి వెంకన్న, కత్తుల యాద య్య, సాగర్ల మల్లయ్య, పాలడుగు చంద్రయ్య, పోల గోని యాదమ్మ, గంజి నాగరాజు, పెరిక కృష్ణ, రాజు, మన్నేశంక ర య్య, కోల్పోల్ యాదయ్య, ప్రవీ ణ్, జీవనజ్యోతి, కుద్దల సైదులు, మిర్యాల శ్రీవాణి, లింగయ్య, యడ వల్లి ప్రేమలత, ఏర్పుల శ్రావణ్ కు మార్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిందేవి గుండెలో ఘనంగా స్నాతకోత్సవం



**ప్రజా దీవెన కట్టగూరు:** కట్టంగూర్ మండలం పెరిందేవి గూడెంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని ముందు తరగ తులకు వెళ్లే విద్యార్థిని విద్యా ర్థులకు స్కూల్ టీచర్ పావని స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేసి వారి భవిష్యత్ కు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా స్కూల్ టీచర్ పావని మాట్లాడుతూ పాఠశాల విద్యార్థు లలో విద్య తో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు సమగ్ర అభివృద్ధి వైపు వెళ్లేలా విద్యార్థులను తీర్చి దిద్దానన్నారు. అనంతరం విద్యా ర్థులను ప్రోత్సహిస్తూ ఉన్నత లక్ష్య లు నిర్దేశించుకుని కృషి చేస్తే విజ యం సాధ్యం అవుతుందని టీచర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, గ్రామ సర్పంచ్ వల్లపు వెంకట నారాయ ణరెడ్డి, RTI ఆక్టివిస్ట్ ఉబ్బని రా జు , నాగేంద్ర తదితరులు పాల్గొ న్నారు.

# మహిళా బిల్లు పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదు

## మహిళా బిల్లు అమలు కాకుండా అడ్డుపడేది బిజెపినే

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ



**ప్రజా దీవెన ,తుంగతుర్తి :** భారతీయ జనతా పార్టీ కి మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి లేదని సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలను అత్యున్నత పదవి లో నియమించింది అలాంటి కాంగ్రెస్ పార్టీ మీద అబాండాలు వేయడం మానుకోవాలి అని హితావు పలికారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో 2023 లోనే ఏకగ్రీవంగా ఆమోధించింది. ఇప్పుడు లోక్ సభలో విఫలమైంది ఏమిటంటే మహిళా బిల్లు ముసుగులో దేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల స్థానాల సంఖ్య ను పెంచడానికి, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి చేసిన ప్రయత్నమే అయినటువంటి 131 రాజ్యాంగ సవరణ బిల్లు అని మహిళా రిజర్వేషన్ బిల్లును కొత్తగా తీసుకురావలసిన అవసరం లేదన్నారు. డీలిమిటేషన్ పేరుతో మళ్ళీ అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కుటిల ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మహిళా బిల్లు ను అమలు చేయకుండా భారతీయ జనతా పార్టీ యే అడ్డుపడుతుందని మహిళా లోకం గమనించి బిజెపి కి తగిన బుద్ది చెప్పాలన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం సేవలు మరువ లేనివి



**ప్రజాదీవెన,కోదాడ:** కోదాడ పట్టణంలో స్థానిక మండల సహకార కళాశాలలో నిర్వహిస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం సేవలు మరువలేని అని,పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్ లు ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎం ఎస్ జూనియర్ కాలేజ్ లో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో వేసవిలో 10 వ తరగతి పూర్తి ఐన విద్యార్థులు పాలిటెక్నిక్, టీజీఆర్ జెసి, టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ జె సి లలో ప్రవేశానికి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం 2012లో స్థాపించి 15 సంవత్సరముల పాటు పేద విద్యార్థులకు గతంలో వీఆర్వో, వీఆర్ఏ, కానిస్టేబుల్స్ ఉద్యోగాల కొరకు కోచింగ్ తీసుకొని ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి స్థిరపడడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు కోచింగ్ ద్వారా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి పాలిటెక్నిక్, టి ఎస్ ఆర్ డబ్ల్యు జె సి, టీజేఆర్జెసి లో సీట్లు సాధించడం గర్వంగా ఉ ందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా తరుపున నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, నిర్వాహకులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఘనంగా శంకర జయంతి వేడుకలు

శారదా సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో శంకర జయంతి వేడుకలను పట్టణంలోని భవానీ నగర్ లో వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వార్డు కౌన్సిలర్ లు కొల్లా కోటిరెడ్డి, 18 వ వార్డు కౌన్సిలర్ కర్రి సుబ్బారావు లు దేవాలయ చైర్మెన్ ముంద్రా రామారావు, కార్యదర్శి,హాజీ న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులైన సుశర్మ ను, మహంకాళి రామప్ప శాస్త్రి,వేదపండితులు సత్యం పాండే లను సత్కరించారు అనంతరంసుశర్మ ఆదిశంకరాచార్యుల విశిష్టత ను, సనాతన ధర్మాన్ని ధైర్యాన్ని పరిరక్షించడం కోసం దేశం నలుమూలలా స్థాపించిన పీఠాల యొక్క విశిష్టతను తెలిపారు ఈ కార్యక్రమంలోభవానీ శంకర సేవాసమితి అధ్యక్షురాలు శ్వేతా రాళ్ళబండి, విశ్రాంతి ఎస్ ఐ, దేవాలయ కమిటీ సభ్యులు పులి వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్.కర్రి శివా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం




**ప్రజా దీవెన, కోదాడ:** జేఈఈ మెయిన్స్ సెషన్– 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ (ఈడబ్ల్యూఎస్) 431, చింతకాయల కార్తీక్1489 (ఓ బి సి), బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లుహోరేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో సరైన శిక్షణ,విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి అధ్యాపకుల మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంతగడ్డపై సన్ రైజర్స్ హ్యాట్రిక్

**ఢిల్లీపై అద్భుత విజయం**

**హైదరాబాద్‌లో పరుగుల వరద.. ఢిల్లీపై 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ విజయం**

**విధ్వంసకర సెంచరీతో అదరగొట్టిన ఓపెనర్ అభిషేక్ శర్మ**

**బౌలింగ్‌లో మలింగ, హర్ష్ దూబే మాయ**

**ఈ విజయంతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరిన ఎస్ఆర్‌హెచ్**





ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సొంత మైదానం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ పరుగుల సునామీ సృష్టించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ అజేయ, విధ్వంసకర శతకంతో కదం తొక్కడంతో, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. సొంతగడ్డపై సన్‌రైజర్స్ కు ఇది వరుసగా మూడో విజయం. ఈ విజయంతో ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు వేయడమే కాకుండా, పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, హైదరాబాద్ బ్యాటింగ్ ప్రదర్శన విధ్వంసక రీతిలో సాగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రత్యర్థి బౌలింగ్ ను ఊచకోత కోశాడు. కేవలం 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 135 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో ఢిల్లీ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (37), ఇషాన్ కిషన్ (25) వేగంగా ఆడగా, చివరిలో హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 37) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.

భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ పోరాడినప్పటికీ, క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో లక్ష్యానికి దూరంగా నిలిచిపోయింది. నితీశ్ రాణా (30 బంతుల్లో 57), సమీర్ రిజ్వీ (41), కేఎల్ రాహుల్ (37) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు.

ముఖ్యంగా సన్‌రైజర్స్ బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. యువ పేసర్ ఎషాన్ మలింగ తన పదునైన బౌలింగ్‌తో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. కీలకమైన డేవిడ్ మిల్లర్ (0), ట్రిస్టన్ స్టబ్స్ (27) సహా మొత్తం 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. మరోవైపు, యువ స్పిన్నర్ హర్ష్ దూబే తన మాయాజాలంతో ఆకట్టుకున్నాడు. కేవలం 2 ఓవర్లు బౌలింగ్ చేసి 12 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీసి ఢిల్లీ ఓటమిని ఖాయం చేశాడు. దీంతో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులకే పరిమితమైంది. ఈ గెలుపుతో సన్‌రైజర్స్ 7 మ్యాచ్‌లలో 4 విజయాలు, 8 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించడం ఆరెంజ్ ఆర్మీ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది.



# చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ

ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ అధికారికంగా ధృవీకరించడంతో సీఎస్‌కే అభిమానులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. టోర్నీ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో ఇది జట్టుకు పెద్ద లోటుగా మారింది.ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ మాత్రే బ్యాటింగ్ చేస్తుండగా కండరాల గాయానికి (హ్యామ్‌స్ట్రింగ్) గురయ్యాడు. క్రీజులో పరుగు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఆయుష్, నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులు, గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేల్చారు. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. "ఆయుష్ మాత్రే ఎడమ కాలు కండరాల గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకుంటున్నాడు. అతను కోలుకోవడానికి కనీసం 6 నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ క్లిష్ట సమయంలో అతనికి అండగా ఉంటాం, ఆయుష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని జట్టు యాజమాన్యం పేర్కొంది.ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజూ శాంసన్ ఓపెనర్లుగా వస్తుండగా, మూడో స్థానంలో ఆయుష్ మాత్రే నమ్మదగ్గ ఆటగాడిగా ఎదిగాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో అతను పోషించిన పాత్ర అమోఘం. ఇప్పుడు అతను అందుబాటులో లేకపోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన ఆటగాడి కోసం కెప్టెన్, కోచింగ్ బృందం అన్వేషిస్తోంది. మిడిల్ ఆర్డర్‌లో అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై ఇప్పుడు అదనపు భారం పడనుంది. ఆయుష్ స్థానంలో కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశంపై సీఎస్‌కే ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రీహాబిలిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు మూడు నెలలు పట్టే అవకాశం ఉండటంతో, అతను వచ్చే దేశవాళీ సీజన్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై జట్టుకు, ఈ మార్పులు ఏ మేరకు కలిసి వస్తాయో వేచి చూడాలి.

# చిక్కుల్లో యూసఫ్ పఠాన్



మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు.ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు.దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై భారతీయ న్యాయ సంహిత (గతంలో ఐపీసీ) లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో,ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది.నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# మధ్య ఓవర్లలో పట్టు కోల్పోయాం: శుభ్‌మన్ గిల్




ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 99 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్.. ముంబై బౌలర్ల ధాటికి కేవలం 100 పరుగులకే చాపచుట్టేసింది. అయితే జట్టు మొత్తం బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ.. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం ఈ ఓటమికి బౌలర్లనే బాధ్యులను చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రజెంటేషన్ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తమ బౌలర్లు మధ్య ఓవర్లలో ధారాళంగా పరుగులు ఇచ్చేశారని అసహనం వ్యక్తం చేశాడు. పిచ్ స్లోగా ఉన్నందున ఇక్కడ 160 నుంచి 170 పరుగులు సరైన స్కోరు అని.. కానీ ముంబైని తక్కువ స్కోరుకు కట్టడి చేయడంలో తమ బౌలర్లు విఫలమయ్యారని గిల్ పేర్కొన్నాడు. సరైన లెంగ్త్‌లో బంతులు వేయకపోవడం వల్లే ముంబై భారీ స్కోరు సాధించిందని ఆయన అభిప్రాయపడ్డాడు.భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు కనీస పోరాట పటిమను కూడా కనబర్చలేదు. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ ఔట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలబడలేకపోయారు. ముంబై బౌలర్లు అశ్వని కుమార్ (4/24), మిచెల్ సాంట్నర్,అల్లా ఘజన్‌ఫర్ చెలరేగడంతో గుజరాత్ పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది. చివరకు 100 పరుగులకే ఆలౌట్ అయి ఐపీఎల్ చరిత్రలో తమ జట్టుకు ఉన్న అతిపెద్ద ఓటమి రికార్డును (99 పరుగులు) నమోదు చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్, తిలక్ వర్మ (101నాటౌట్) వీరోచిత సెంచరీతో 199 పరుగులు చేసింది. నిజానికి గుజరాత్ బౌలర్ కగిసో రబాడ పవర్‌ప్లేలోనే 3 వికెట్లు తీసి ముంబైని దెబ్బతీసినా.. మిడిల్ ఓవర్లలో ఇతర బౌలర్లు తిలక్ వర్మను అడ్డుకోలేకపోయారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ముంబై బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో గుజరాత్ చేతుల్లోంచి మ్యాచ్ జారిపోయింది.భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు కనీస పోరాట పటిమను కూడా కనబర్చలేదు. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ ఔట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలబడలేకపోయారు. ముంబై బౌలర్లు అశ్వని కుమార్ (4/24), మిచెల్ సాంట్నర్,అల్లా ఘజన్‌ఫర్ చెలరేగడంతో గుజరాత్ పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది. చివరకు 100 పరుగులకే ఆలౌట్ అయి ఐపీఎల్ చరిత్రలో తమ జట్టుకు ఉన్న అతిపెద్ద ఓటమి రికార్డును (99 పరుగులు) నమోదు చేసుకుంది. ఈ అద్భుత విజయంతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి ఎగబాకింది. ఆడిన 6 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో 4 పాయింట్లు సాధించి నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకుంది. మరోవైపు ఈ భారీ ఓటమి వల్ల గుజరాత్ టైటాన్స్ ఆరో స్థానానికి పడిపోయింది. మూడు విజయాలు ఉన్నప్పటికీ.. రన్ రేట్ భారీగా దెబ్బతినడం ఆ జట్టును ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఓటమి ఓ చిన్న అడ్డంకి మాత్రమేనని, రాబోయే మ్యాచుల్లో బలంగా పుంజుకుంటామని శుభ్‌మన్ గిల్ ధీమా వ్యక్తం చేశాడు.

# క్రికెట్‌లో బిష్ణోయ్ గ్యాంగ్ కలకలం

క్రికెట్ ప్రపంచంలో మరో కలకలం రేగింది. పవిత్రమైన క్రీడగా భావించే క్రికెట్‌లో మాఫియా అడుగుపెట్టిందన్న వార్త క్రీడాభిమానులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ కుంభకోణంలో కెనడా జాతీయ జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... ఈ ఫిక్సింగ్ వెనుక భారత మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఇప్పటికే రంగంలోకి దిగి విచారణను వేగవంతం చేసింది.కెనడియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కథనం ప్రకారం.. జూలై 2025లో బ్రిటిష్ కొలంబియాలోని ఒక రెస్టారెంట్‌లో జరిగిన సంఘటన ఈ కుంభకోణానికి పునాది వేసింది. అక్కడ భోజనం చేస్తున్న కెనడా జాతీయ జట్టు స్టార్ ప్లేయర్ దగ్గరకు ఇద్దరు వ్యక్తులు వచ్చి, తాము బిష్ణోయ్ గ్యాంగ్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారట. దిల్‌ప్రీత్ బజ్వాను జట్టులోకి తీసుకోవడమే కాకుండా, అతన్ని కెప్టెన్‌గా నియమించడానికి మద్దతు ఇవ్వాలని, లేదంటే అతని కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. గన్ పాయింట్ బ్లాకులో పెట్టి బెదిరించి జట్టు కెప్టెన్‌ను మార్చడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్ విపరీతమైన అనుమానాలకు తావిచ్చింది. ఆ ఓవర్‌లో అతను అనూహ్యంగా పరుగులు ఇచ్చుకోవడం, బౌలింగ్ శైలి అనుమానాస్పదంగా ఉండటంతో ఐసీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పాట్ ఫిక్సింగ్ జరిగిందన్న బలమైన అనుమానంతో బజ్వా మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి, అతనిపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే గ్యాంగ్‌స్టర్లతో అతనికి ఉన్న లింకులు బయటపడుతున్నాయి. జైలులో ఉంటూనే నెట్‌వర్క్ నడిపే బిష్ణోయ్, ఇప్పుడు క్రికెట్ బెట్టింగ్ మాఫియాలోకి కూడా ప్రవేశించాడని రిపోర్టులు చెబుతున్నాయి.కేవలం ఆటగాళ్లే కాకుండా, క్రికెట్ కెనడా ప్రెసిడెంట్ అరవిందర్ ఖోసా కూడా ఈ ముఠాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దిల్‌ప్రీత్ బజ్వాను కెప్టెన్ చేయడంలో ఖోసా కీలక పాత్ర పోషించారని, ఇది కేవలం మ్యాచ్‌లు ఫిక్స్ చేసి డబ్బు సంపాదించడానికే అని కొందరు బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే ఖోసా ఈ ఆరోపణలను కొట్టిపారేశారు. ఇదంతా తనపై జరుగుతున్న రాజకీయ కుట్ర అని ఆయన వాదిస్తున్నారు. మరోవైపు, మాజీ కోచ్ ఖుర్రం చోహన్ కూడా గతంలో మ్యాచ్ ఫిక్సింగ్ కోసం బోర్డు సభ్యుల నుంచి ఒత్తిడి ఎదుర్కొన్నట్లు పేర్కొనడం సంచలనం రేపుతోంది.కెనడా ప్రభుత్వం ఇప్పటికే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఒక ఉగ్రవాద సంస్థగా గుర్తించింది. సౌత్ ఏషియన్ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా అక్కడ హత్యలు, వసూళ్లు, కాల్పులకు తెగబడుతోంది. ఇప్పుడు వీరి దృష్టి క్రికెట్‌పై పడటం ఆటగాళ్ల భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇస్తే తప్ప, ఇది ఎంత దూరం విస్తరించిందో తెలియదు. ప్రస్తుతానికైతే వరల్డ్ కప్ వేదికగా జరుగుతున్న ఈ పరిణామాలు క్రికెట్ పరువును గంగలో కలిపేలా ఉన్నాయి.



# జూన్ 11న డ్రాగన్ మూవీ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు.ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.



# జైలర్-2 షూటింగ్ పూర్తి

## కేక్ కట్‌చేసి సెటబ్రేషన్ చేసుకున్న యూనిట్

సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ గురించి తాజాగా కీలక అప్‌డేట్ వెలువడింది. చిత్ర బృందం అధికారికంగా షూటింగ్ పూర్తయిందని ప్రకటించడంతో, అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా చిత్ర యూనిట్ రజనీతో కలిసి కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ సందర్భంగా బయటకు వచ్చిన ఫోటోలు, వీడియోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేస్తే, సినిమా అనుకున్న సమయానికి ముందే విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు చిత్ర బృందం అధికారిక విడుదల తేదీని ప్రకటించలేదు. దీంతో అభిమానులు రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, ఎస్.జే. సూర్య, మోహన్‌లాల్, రమ్య కృష్ణన్, మిర్నా మీనన్, యోగి బాబు వంటి పలువురు ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను అలరించనుంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా, సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. అయితే 'జైలర్ 2' షూటింగ్ పూర్తవడంతో, ఇప్పుడు అందరి దృష్టి పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరియు రిలీజ్ డేట్‌పై ఉంది. రజనీకాంత్ స్టైల్, నెల్సన్ మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికలో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ప్యారడైజ్ కోసం రెండేళ్ల సమయం కేటాయింపు

## నటి కాయదు లోహర్ సంచలన నిర్ణయం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో 'సైజ్ జీరో' కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.



# 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల

కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రంలో యానీ దయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ దయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. బలగం సత్య, లిరిసిస్ట్ రాంబాబు గోసాల కూడా చిత్ర విజయానికి తమ ఆకాంక్షలను తెలియజేశారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA